
మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
శుక్రవారం | 31 |జూలై | 2026 | పేజీలు: 15





## విజయవాడ టు మచిలీపట్నం ఆరులైన్ల రహదారికి డీపీఆర్ సిద్ధం

లోక్‌సభలో కేంద్రం వెల్లడి



6 లో

# పచ్చని వరి నాట్లతో పసిడి పండాలి



పి.మీరాహుస్సేన్ ఖాన్

14 లో

శాస్త్రీయ సాగు విధానాలను పాటించాలి
మెరుగైన దిగుబడి సాధించాలి
ఎరువులకు ఎలాంటి కొరత లేదు
పొలం బాట పట్టి అన్నదాతలతో మాట కలిపిన కలెక్టర్ లక్ష్మీశ

-విజయవాడ, మనంబ్యూరో


## ఎల్‌నినో ప్రభావాన్ని అవకాశంగా మలుచుకోవాలి

ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి
సంప్రదాయ వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి
సాగు చేస్తున్న ప్రతి రైతు పంటల బీమా పథకంలో తప్పనిసరిగా చేరాలి
జిల్లా కలెక్టర్ సి యం సాయి కాంత్ వర్మ



7 లో

## ఆషాఢ సారె...



9 లో

# సామినేని విమలాభాను ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు సంబరాలు



జగ్గయ్యపేట: జూలై 30 మనం న్యూస్ః విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు సంబరాల ను అట్టహాసంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి, విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామినేని విమలాభాను , మహిళా ప్రముఖులు, వీర మహిళలతో కలిసి గోరింటాకు వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలకు గోరింటాకు పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆషాఢ మాసంలో గోరింటాకు సంప్రదాయం మహిళల ఐక్యతకు, సాంస్కృతిక విలువలకు ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు , పట్టణంలోని పలు సంస్థలకు చెందిన ప్రముఖ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# ఏపీలోని 9 జిల్లాల్లో పీఎంఎఫ్బీవై బీమా భాగస్వామిగా టాటా ఏఐజీ

గాంధీనగర్ జూలై 30 మనం న్యూస్: 2026 ఖరీఫ్ సీజన్కి సంబంధించి ఆంధ్రప్రదేశ్లోని తొమ్మిది జిల్లాల్లో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను (పీఎంఎఫ్బీవై) బీమా భాగస్వామిగా టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ అమలు చేయనుంది. అనకాపల్లి, బాపట్ల, చిత్తూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కృష్ణ, కర్నూలు, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలు వీటిలో ఉన్నాయి. స్కీము కింద నోటిఫై చేసిన పంటలను సాగు చేస్తున్న రైతులను పథకంలో ఎన్రోల్ చేసేందుకు టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తోడ్పాటు అందిస్తుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పంట సంబంధ రిస్కుల నుంచి ఎదురయ్యే ఆర్థిక ప్రభావాలను అధిగమించేందుకు, జీవనోపాధిని సంరక్షించుకునేందుకు పీఎంఎఫ్బీవైలో చేరడం వల్ల రైతులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుంది. బ్యాంకులు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీ) లేదా నేరుగా అధికారిక పీఎంఎఫ్బీవై వెబ్సైట్ ద్వారా రైతులు ఎన్రోల్ చేసుకోవచ్చు. అలాగే కటాఫ్ తేదీలోగా తమకు వర్తించే ప్రీమియంను చెక్ చేసుకుని, ఎన్రోల్మెంట్ ప్రక్రియను పూర్తి చేయొచ్చు. ప్రకృతి వైపరీత్యాలు, కీటకాలు, వ్యాధుల వల్ల తలెత్తే పంట నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా పీఎంఎఫ్బీవై పంట బీమా పథకాన్ని అందిస్తున్నాయి.

# నార్త్ సౌత్ ఫౌండేషన్ ఉపకార వేతనాలు పొందిన వారి సామజిక సేవా కార్యక్రమాలు



మైలవరం జులై 30 మనం న్యూస్ :జోరు వానలో సైతం స్థానిక గ్రామం లో రోడ్ వెంబడి ఉండే చంటి పిల్లల తల్లులకు, అనాధలకు, వృద్దులకు, యాచకులకు భోజనం ప్యాకెట్స్, మంచి నీటి బాటిల్ మరియు దుప్పట్లు పంచిపెట్టే కార్యక్రమము జరిగినది. స్థానిక లకిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ ఉపకార వేతనాలు పునరుద్ధరణ లో భాగంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్, ఆధ్వర్యంలో ఓల్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్) సౌజన్యంతో గ్రామం లో రోడ్ వెంబడి ఉండే చంటి పిల్లల తల్లులకు, అనాధలకు, వృద్దులకు, యాచకులకు భోజనం ప్యాకెట్స్, మంచి నీటి బాటిల్ మరియు దుప్పట్లు పంచిపెట్టే కార్యక్రమము జరిగినదని నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. ఇస్కాన్ అక్షయ పాత్ర వారి భోజనం పొట్లాలు అందజేశామని వెల్లడించారు. జోరున వర్షం పడుతున్నా కూడా ఖాతరు చేయకుండా పేదల గుడిసెల వద్దకు వెళ్లి భోజనం పొట్లాలు అందజేశామని గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. నార్త్ సౌత్ ఫౌండేషన్ హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్ వారి ఆదేశాల మేరకు ఉపకారవేతనాలు పునరుద్ధరణ పొందడానికి విద్యార్థిని విద్యార్థులు సంవత్సరం లో 50 గంటలకు పైగా సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ధ్రువపత్రం పొందిఉండాలి. మైలవరం ఓల్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్) వారి సౌజన్యంతో ఈ సంవత్సరం ఉపకారవేతనాలు పునరుద్ధరణ పొందడానికి ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరియు ప్రకృతి క్లబ్ వారి ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఆరు సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు వీలు కుదిరితే మరి కొన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఉపకారవేతనాలు పొందిన వారు బాగా చదువుకోవడంతోపాటు సమాజానికి తమవంతు సహాయం అందించాలని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.శివహరి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఓల్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్) సభ్యులు, నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.శివహరి ప్రసాద్, మరియు నార్త్ సౌత్ ఫౌండేషన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# మా పార్టీ అంతర్గత వ్యవహారాలపై వైసీపీకి అనవసర ఆసక్తి ఎందుకు ?

**▶▶ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలకు టీడీపీ నుంచి ఘాటు కౌంటర్**



నందిగామ,జులై30(మనం న్యూస్)ః వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఇటీవల తెలుగుదేశం పార్టీపై చేస్తున్న వ్యాఖ్యలపై చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామ టీడీపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం వేదికగా ఘాటుగా స్పందించారు. తమ పార్టీ అంతర్గత వ్యవహారాలపై వైసీపీ నాయకులు అనవసరంగా వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. తమ పార్టీలో ఏం జరుగుతుందో చూసే ముందు మీ హయంలో 5 ఏళ్ల పాలనలో మీ పార్టీ లో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు మర్చిపోలేదు మర్చిపోలేరనీ టీడీపీ నేతలు అన్నారు. పరిటాలలో సొంత పార్టీ నాయకుల మధ్య జరిగిన ఘర్షణలు, సొంత పార్టీ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి మృతికి కారణం, కంచికచర్లలో సొంత పార్టీ నాయకులపైనే ఎస్సీ, ఎస్టీ చట్టాల కింద కేసులు నమోదైన ఘటనలు, వెల్లంకిలో సొంత పార్టీ నాయకుల తిరుగుబాటు వంటి సంఘటనలు ప్రజలకు గుర్తున్నాయని పేర్కొన్నారు. నందిగామలో జరిగిన పరిణామాలు అందరికీ తెలుసు నందిగామలో వైసీపీకి చెందిన కౌన్సిలర్లు వేధింపులు తట్టుకోలేక పదవులు, ఊర్లు వదిలిన పరిస్థితులు కూడా ప్రజలకు తెలిసిన విషయాలేనని తెలిపారు.అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ నాయకులు రోజుకో ఆరోపణ చేస్తూ రాజకీయ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఆ నైతిక హక్కు వైసీపీకి లేదన్న టీడీపీ పేకాట, జూదం, శాంతిభద్రతల అంశాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని టీడీపీ నేతలు విమర్శించారు. అన్నా క్యాంటీన్ల ప్రారంభాన్ని అడ్డుకున్న ఘటనలను ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారని అన్నారు. హైకోర్టు ఉత్తర్వుల అమలుకు వెళ్లే సందర్భాల్లో కూడా రాజకీయ హంగామా సృష్టించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. నందిగామ అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు 5 ఏళ్ల మీ పరిపాలనలో నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి ప్రజలు మర్చిపోలేదు.

## అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రోడ్లు, కాలువలు, డ్రైనేజీలు, తాగునీటి పథకాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.ప్రజలు రికార్డు మెజారిటీతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని గెలిపించడం అభివృద్ధి పాలనకు ఇచ్చిన మద్దతేనని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను స్వయంగా విని, వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు.టీడీపీ ఒక పెద్ద కుటుంబమని, చిన్నచిన్న అభిప్రాయ భేదాలు సహజమేనని, వాటిని పార్టీ అంతర్గతంగా పరిష్కరించుకునే సామర్థ్యం తమకు ఉందని స్పష్టం చేశారు. టీడీపీలో ఏమి జరుగుతుందనే దానిపై వైసీపీ నాయకులు ఆసక్తి చూపాల్సిన అవసరం లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సౌమ్య గారి సారథ్యంలో పార్టీ శ్రేణులు అందరం ఏకతాటిపై నడిచి ప్రతి గ్రామంలో పసుపు జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేస్తామని . చిన్నచిన్న విభేదాలు తాత్కాలికమేనని, వైసీపీని రాజకీయంగా ఎదుర్కొనే విషయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఒకే మాట, ఒకే బాటలో ఉన్నారని స్పష్టం చేశారు. అసత్య ప్రచారాలు చేసే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉండాలని హెచ్చరించారు.

# ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ గ్రామనా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**▶▶ జిల్లా స్థాయి పదవులు పొందిన నాయకులకు ఘన సన్మానం కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



పెనుగంచిప్రోలు జులై 30 మనం న్యూస్ః నూతనంగా పదవులు పొందిన నేతలు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరల అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు జిల్లా స్థాయిలో పార్టీ పదవులు పొందిన పెనుగంచిప్రోలు మండల నాయకులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని నూతనంగా పదవులు పొందినవారిని ఘనంగా సత్కరించారు.

## పదవులు పొందిన వారి పేర్లు

యర్రం శెట్టి నాగబాబు - జిల్లా సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి .ఈటూరి వెంకట్ - జిల్లా వాలంటీర్ విభాగ ప్రధాన కార్యదర్శి .గడాటి పెద్దోడు జిల్లా - వైయస్సార్ టి యు ఎస్ కార్యదర్శి .షేక్ ఖదీర్ జిల్లా - గ్రీవెన్స్ సెల్ ప్రధాన కార్యదర్శి .భూక్య గోపాలస్వామి - జిల్లా గ్రీవెన్స్ కార్యదర్శి.గంగాధరి రామారావు - జిల్లా గ్రీవెన్స్ కార్యవర్గ సభ్యులు .పోపూరు రామకోటేశ్వరరావు - జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శి . తోటపల్లి సురేష్ - జిల్లా ప్రచార విభాగ కార్యవర్గ సభ్యులు .పలగాని శ్రీను జిల్లా విద్యార్థి విభాగ కార్యవర్గ సభ్యులు .మేకల నాగరాజు - జిల్లా డాక్టర్ విభాగ కార్యవర్గ సభ్యులు .కావూరి వాణి - జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి . పిల్లి నెహ్రూ - సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి .కలక అమ్మయ్య - జిల్లా పంచాయతీరాజ్ కార్యవర్గ సభ్యులు గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు కనిపించడం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలు, అరాచకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి వాస్తవాలను తెలియజేయాలని పిలుపునిచ్చారు.



తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమించాలని ఆయన సూచించారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడేలా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పార్టీని బలోపేతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీల నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి-సంక్షేమానికి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- ప్రజల ముంగిటకు రెండేళ్ల పాలన విజయాలు
- 9వ వార్డులో ఇంటింటా కరపత్రాల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,జులై30(మనం న్యూస్):** అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం 9వ వార్డు ముక్కపాటి కాలనీలో గురువారం కూటమి నేతలతో కలిసి 'అభివృద్ధి-సంక్షేమానికి రెండేళ్ల నమ్మకం కూటమి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన సంక్షేమ విజయాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని, అభివృద్ధి కుంటుపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించేందుకు విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రాబోయే రోజుల్లో నవ్యాంధ్రప్రదేశ్ను మరింత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తంగిరాల సౌమ్య ధీమా వ్యక్తం చేశారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రజల ఆశీస్సులతో నందిగామను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్సెలార్ మిట్టల్‌కు రెండో త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలు

**గాంధీనగర్ జూలై 30 మనం న్యూస్:** ప్రపంచంలోనే అగ్రగామి ఉక్కు, గనుల సంస్థ ఆర్సెలార్ మిట్టల్ 2026 రెండో త్రైమాసికంతో పాటు తొలి ఆరు నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. రెండో త్రైమాసికంలో సంస్థ స్థూల నిర్వహణ లాభం 2.1 బిలియన్ అమెరికా డాలర్లుగా నమోదైంది. తొలి ఆరు నెలల్లో ఈబీఐటీడీఏ 8.8 శాతం పెరిగి 3.743 బిలియన్ డాలర్లకు చేరగా, టన్నుకు 155 డాలర్ల లాభ మార్జిన్ నమోదైంది. ఇదే కాలంలో నికర లాభం 700 మిలియన్ డాలర్లుగా నమోదైంది. తొలి ఆరు నెలల్లో సంస్థ అమ్మకాలు 4.9 శాతం పెరిగి 32.2 బిలియన్ డాలర్లకు చేరాయి. ఉక్కు సగటు విక్రయ ధరలు 10.2 శాతం పెరగడం దీనికి ప్రధాన కారణంగా నిలిచింది. నిర్వహణ లాభం 1.8 బిలియన్ డాలర్లుగా నమోదైంది. వాటాదారులకు 600 మిలియన్ డాలర్లు తిరిగి చెల్లించినప్పటికీ సంస్థ నగదు నిల్వలు 10.4 బిలియన్ డాలర్లతో బలంగా కొనసాగాయి. నికర రుణభారం స్వల్పంగా పెరిగి 9.5 బిలియన్ డాలర్లకు చేరింది. సంస్థ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి ఆదిత్య మిట్టల్ మాట్లాడుతూ, యూరప్లో వ్యాపార పరిస్థితులు మెరుగుపడుతున్నాయని, కొత్త దిగుమతి కోటా విధానం, కార్బన్ సరిహద్దు సర్దుబాటు విధానం (సీబీఏఎం) అమలుతో పోటీ పరిస్థితులు సమతుల్యంగా మారుతున్నాయని తెలిపారు. ఆగస్టు 1న ఆర్సెలార్ మిట్టల్ తన 20వ వార్షికోత్సవాన్ని జరుపుకోనుందని, భారత్తో పాటు ప్రపంచంలోని కీలక మార్కెట్లలో చేపట్టిన విస్తరణ ప్రాజెక్టులు 2026 నుంచి అదనంగా 1.8 బిలియన్ డాలర్ల స్థూల నిర్వహణ లాభాన్ని అందిస్తాయని ఆయన వెల్లడించారు. ఇంధన పరివర్తన, కృత్రిమ మేధ ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఉక్కు కీలక పాత్ర పోషిస్తుందని, రానున్న సంవత్సరాల్లో సంస్థ మరింత వృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలు, డిజిటలీకరణ దిశగా ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# చట్టసభలలో ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

- కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- ఆగస్టు 5, 6, 7 తేదీల్లో బీసీలు చలో ఢిల్లీ
- ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వరప్రసాద్ యాదవ్ పిలుపు



**గాంధీనగర్ ఆగస్టు 30 మనం న్యూస్ :** స్థానిక సంస్థలు, అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ఓబీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు అమలు చేయాలని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విజయవాడ గాంధీ నగర్ లోని ఒక హోటల్లో జరిగిన విలేకరి సమావేశంలో వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో 54 శాతం జనాభా కలిగి ఉన్నటువంటి ఓబీసీలకు రాజకీయ సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని కల్పించేందుకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఓబిసి రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా 34% రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఓబీసీలకు రాజకీయ రంగంలో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోడీపై సీఎం చంద్రబాబు నాయుడు ఒత్తిడి తీసుకురావాలని వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్ళు గడిచినప్పటికీ నేటికీ ఓబీసీలకు ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖ లేకపోవడం వల్ల ఈ వర్గాలు ఆర్థిక అసమానతలు లోగిల్లో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీలకు ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖ ఏర్పాటు దిశగా విధాన నిర్ణయం తీసుకోవాలని ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఓబీసీ సంక్షేమ సంఘం నియామకాలు:**

ఓబీసీ సంక్షేమ సంఘం సిఆర్డిఏ ప్రాంతంలో పి.విజయబాబు ను నియమిస్తూ వరప్రసాద్ యాదవ్ నియామక ఉత్తర్వులు అందజేశారు ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చింకా శ్రీనివాస్ యాదవ్, పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యక్షులుగా బోను మణి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాలవెల్లి రవి, నరసరావుపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామారావు నియమిస్తూ వరప్రసాద్ యాదవ్ వారికి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజాన్ సింగ్ ఓబిసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమాదేవి, నగర అధ్యక్షురాలు రూప , ఓబీసీ,ఎస్సీ,ఎస్టీ సాధికారిత సంఘం రాష్ట్ర కన్వీనర్ కళ్యాణ్. ఓబీసీ సంక్షేమ సంఘం విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి బి.కాశీ విశ్వనాథ్ , ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎమ్ .చంద్రశేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి శాకంబరీ ఉత్సవాలు

- శ్రీ సత్తమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లి అమ్మవార్లకు మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆషాడ సారె



**నందిగామ,జులై30(మనం న్యూస్):** నందిగామ మండలం అంబరుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి శాకంబరీ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గురువారం ఆలయ ఈవో పీవీకి సీతా రావమ్మ,, ఆలయ కమిటీ చైర్మన్ మంచాల మాధవరావు ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షణలో గ్రామంలోని దేవతామూర్తులకు ఆషాడసారె సమర్పించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయ కమిటీ చైర్మన్ మాధవరావు ధర్మకర్తల మండలి సభ్యులు గ్రామస్తులతో కలిసి గ్రామంలోని శ్రీ సత్తమ్మ తల్లి అమ్మవారు, ముత్యాలమ్మ తల్లి అమ్మవార్లకు పసుపు కుంకుమ గాజులు, పువ్వులు పూజా ద్రవ్యాల తో ఆషాడసారెను సమర్పించారు, వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిసి గ్రామాలు పాడిపంటలతో తొల తొవ్వాలని కోరుకుంటూ దేవతా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు.. ఈ పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు సత్తమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు.

# క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా



- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన
- తుర్లపాడు ఘటనలో గాయపడిన టీడీపీ నేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ

**విజయవాడ,జులై30(మనం న్యూస్):** తుర్లపాడు గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలో గాయపడి విజయవాడలోని పుష్ప హోటల్ సెంటర్ సమీపంలోని సన్రైజ్ హాస్పిటల్తో పాటు ఐదవ రూట్ నంబర్ ఆంధ్ర మెయిన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న టీడీపీ నేతలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించారు. నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, కూటమి నేతలతో కలిసి ఆసుపత్రులకు వెళ్లిన ఎమ్మెల్యే, క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, క్షతగాత్రులైన దాసరి చిన్న ప్రభు, పొల్లా పుల్లారావు,దాసరి అశోక్, అప్పారావు తదితరుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న ఆమె, వారికి మెరుగైన వైద్యం అందించడంలో ఎటువంటి లోటు లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ గారితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పదేళ్ల జీవిత బీమా కవరేజ్‌తో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ కొత్త పాలసీ



**గాంధీనగర్ జూలై 30 మనం న్యూస్:** స్వల్పకాలిక ఆర్థిక బాధ్యతలకు తక్కువ ప్రీమియంతో రక్షణ కల్పించే లక్ష్యంతో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తన ఐప్రొటెక్ట్ స్మార్ట్ ప్లస్ జీవిత బీమా పాలసీలో 10 ఏళ్ల జీవిత బీమా కవరేజ్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. గృహ రుణాలు, పిల్లల ఉన్నత విద్య, వ్యాపార రుణాలు వంటి నిర్దిష్ట ఆర్థిక బాధ్యతలు ఉన్న వారికి ఈ పాలసీ ప్రయోజనకరంగా ఉంటుందని సంస్థ తెలిపింది. తక్కువ ప్రీమియంతో అధిక బీమా రక్షణ పొందే అవకాశం ఈ పథకంలో కల్పించారు. అంతేకాకుండా రూ.67,100 వరకు విలువైన ఉచిత ఆరోగ్య, వెల్నెస్ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో రూ.3 లక్షల వరకు తక్షణ క్లెయిమ్ చెల్లింపు, ప్రాణాంతక వ్యాధి నిర్ధారణ అయితే 100 శాతం బీమా మొత్తాన్ని చెల్లించే ప్రత్యేక సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా సంస్థ పంపిణీ విభాగం అధిపతి మణికందన్ రాజమణి మాట్లాడుతూ, వినియోగదారుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా తక్కువ వ్యయంతో 10 ఏళ్ల కాలపరిమితి గల ఈ పాలసీని ప్రవేశపెట్టామని తెలిపారు. 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సంస్థ 99.3 శాతం క్లెయిమ్ పరిష్కార నిష్పత్తిని నమోదు చేయడంతో పాటు, సగటున ఒక రోజులోనే క్లెయిమ్లను పరిష్కరించిందన్నారు. ఇదే కాలంలో రూ.1,306 కోట్ల మరణ క్లెయిమ్లను, రూ.3,360 కోట్ల మెచ్యూరిటీ, సర్వైవల్ బెనిఫిట్లను చెల్లించగా, 2026 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.5,149 కోట్ల మరణ క్లెయిమ్లు, రూ.15,363 కోట్ల మెచ్యూరిటీ, సర్వైవల్ బెనిఫిట్లను చెల్లించినట్లు వెల్లడించారు.

# ఇన్‌స్టాగ్రామ్‌లో స్నేహం పేరుతో వేధింపులు

- మార్ఫింగ్ ఫోటోలతో బ్లాక్మెయిల్, టెక్నాలజీ సహాయంతో నిందితుడి అరెస్ట్- (జైలు పాలు)..
- మహిళల భద్రతే ఎన్టీఆర్ పోలీసుల ప్రథమ ప్రాధాన్యత
- సోషల్ మీడియాలో అపరిచితుల తో స్నేహాలు ప్రమాదకరం




**మైలవరం జులై 30 మనం న్యూస్ః** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ రూరల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, ఐపీఎస్, ఇన్చార్జ్ స్థానిక ఏసీపీ రామచంద్రరావు పర్యవేక్షణలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అవగాహన కార్యక్రమాలతో పాటు మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లా, పోడూరు మండలం, పండితవల్లూరు గ్రామానికి చెందిన తోట కృష్ణ అనే వ్యక్తి మైలవరానికి చెందిన ఓ వివాహితతో ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకొని, చాటింగ్ చేస్తూ ఆమెను తనతో శారీరక సంబంధం పెట్టుకోవాలని పదేపదే వేధించాడు. బాధితురాలు అతని కోరికలకు లొంగకపోవడంతో, ఆమె సోషల్ మీడియాలో అందుబాటులో ఉన్న ఫోటోలను మార్ఫింగ్ చేసి, నకిలీ (ఫేక్) ఇన్స్టాగ్రామ్ ఖాతాలు సృష్టించి, ఆమెను బ్లాక్మెయిల్ చేయడం ప్రారంభించాడు. అంతే కాకుండా, ఆ మార్ఫింగ్ ఫోటోలనుస్థానిక ప్రాంతానికి చెందిన పలు వ్యక్తులు, పబ్లిక్ సోషల్ మీడియా ఖాతాలు, గ్రూపులకు పంపిస్తూ బాధితురాలిని తీవ్ర మానసిక వేదనకు గురిచేసి, తన కోరికలకు ఒప్పించేందుకు ప్రయత్నించాడు. అయితే నిందితుడు ఇంతటితో ఆగకుండా, గత రెండు రోజులుగా బాధితురాలి కదలికలపై నిఘా ఉంచి, మరో నేరానికి పాల్పడే ఉద్దేశంతో ఈ ప్రాంతానికి వచ్చినట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ఎవిడెన్స్, సీసీటీవీ విశ్లేషణ, తదితర సాంకేతిక ఆధారాలను వినియోగించి నిందితుడి కదలికలను గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. ఈ చర్యతో బాధితురాలిపై సంభవించే ప్రమాదాన్ని ముందుగానే నివారించగలిగారు. ఈ కేసును అత్యంత వేగంగా, సాంకేతిక ఆధారాలతో ఛేదించి బాధితురాలిని రక్షించడంతో పాటు నిందితుడిని అరెస్టు చేసిన పోలీసుల పనితీరును పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్ అభినందించారు. దర్యాప్తు మరింత విస్తరణ ఈ కేసు దర్యాప్తులో భాగంగా, నిందితుడు మార్ఫింగ్ చేసిన ఫోటోలను ఈ ప్రాంతాని కి చెందిన కొన్ని పబ్లిక్ సోషల్ మీడియా ఖాతాలకు పంపిన అనంతరం, వారిలో కొందరు నిందితుడితో సంప్రదింపులు జరిపి, కొంత మేర సహకరించినట్లు ప్రాథమిక సమాచారం పోలీసులకు లభించింది. ఈ మేరకు ఆయా సోషల్ మీడియా ఖాతాలు, ఫోన్ నంబర్లు, డిజిటల్ కమ్యూనికేషన్ వివరాలపై సాంకేతిక విశ్లేషణ కొనసాగుతోంది. దర్యాప్తులో నిందితుడికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించి నట్లు, నేరాన్ని ప్రోత్సహించి నట్లు లేదా ఏ రూపంలో నైనా సహాయం చేసినట్లు తేలితే, అటువంటి వ్యక్తులపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి.

## ప్రజలకు – ముఖ్యంగా మహిళలు, యువతులకు పోలీసుల విజ్ఞప్తి

సోషల్ మీడియా వేదికలైన ఇంస్టాగ్రామ్ , ఫేస్బుక్ , స్నాప్చాట్ తదితర ప్లాట్ఫారమ్లలో అపరిచితులతో స్నేహాలు చేయడం, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, వీడియోలు పంచుకోవడం, వ్యక్తిగతంగా కలవడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. కాబట్టి మహిళలు, యువతులు అపరిచితుల స్నేహాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఎవరైనా సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బ్లాక్మెయిల్, మార్ఫింగ్ ఫోటోలు, అసభ్య సందేశాలు లేదా బెదిరింపు లకు పాల్పడితే భయపడ కుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాలని కోరారు. అదేవిధంగా, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులను షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం, కామెంట్ల ద్వారా ప్రోత్సహించడం లేదా నేరస్తులకు ఏ రూపం లోనైనా సహకరించడం కూడా చట్టరీత్యా నేరమేనని స్పష్టం చేశారు. అలాంటి వారి పాత్రను సాంకేతిక ఆధారాలతో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. మహిళలపై నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలతో పాటు సైబర్ నేరస్తులుగా నమోదయ్యే కేసులు వారి భవిష్యత్తు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని, కుటుంబ గౌరవం, సామాజిక ప్రతిష్ఠ దెబ్బతింటుంది అని తెలిపారు.'మహిళల భద్రతే ఎన్టీఆర్ పోలీసుల అత్యున్నత ప్రాధాన్యత. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ మహిళలపై నేరాలకు పాల్పడే వారిని ఎక్కడున్నా గుర్తించి చట్టం ముందు నిలబెడతాం. నేరస్తులకు సహకరించే వారినీ ఉపేక్షించము అన్నారు.

# వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కల్యాణోత్సవంతో ముగిసిన పవిత్రోత్సవాలు

**జగ్గయ్యపేట జూలై 30 మనం న్యూస్ః** వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న స్వామి వారి పవిత్రోత్సవాలు గురువారం పూర్ణాహుతి ,స్వామి వారి కల్యాణ మహోత్సవంతో ముగిసాయి. ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామంలోని పవిత్ర కృష్ణా నదీ తీరమున వెలసిన పంచ నరసింహ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానములో వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం నిర్వహించు పవిత్రోత్సవములలో భాగంగా గురువారం ఉదయం 7 గంటల నుండి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పూర్ణాహుతి కార్యక్రమములు నిర్వహణ అనంతరం శ్రీ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరా దత్తు తరపున రాంప్రసాద్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఆలయ కార్య నిర్వాహణ అధికారి కానూరి సురేష్ బాబు పవిత్రోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ పవిత్రోత్సవ కార్యక్రమములకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరా దత్తు సౌజన్యముతో స్వామి వారికి, అమ్మవార్లకు పట్టు వస్త్రములు, పూలు పూల దండలు, ప్రసాదములు, మండపం అలంకరణ, పూజ సామాగ్రి సమర్పించినారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసారు.

# రోడ్డు ధ్వంసమైనా పట్టించుకోని అధికారులు,పాలకులు




- సొంత నిధులతో రోడ్డు మరమత్తుల కు శ్రీకారం చుట్టిన కాలనీవాసులు

**జగ్గయ్యపేట జులై 30 మనం న్యూస్ః** జగ్గయ్యపేట పట్టణంలోని డాలర్స్ కాలనీ లో రోడ్డు ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. చిన్న వర్షానికి కూడా ఈ రోడ్డు చెరువుల మారుతుంది. ఈ నేపద్యంలో డాలర్స్ కాలనీ ప్రెసిడెంట్ ఎంఈఓ , ఎల్.చిట్టిబాబు, కార్యదర్శి పాపారావు ఆధ్వర్యంలో కాలనీ వాసుల సొంత నిధులతో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు .ట్రాక్టర్లతో మట్టిని పోసి జెసిబి సహాయంతో చదును చేయించి రాకపోకలకు అనువుగా రోడ్డుకు మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ చిట్టిబాబు మాట్లాడుతూ రోడ్డు ధ్వంసం అయిందని మరమ్మత్తులు చేయించవలసిందిగా పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసిన ఫలితం లేకపోవడంతో మా కాలనీవాసుల సహకారంతో సొంత నిధులతో ఈ మరమ్మతుల పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో గంధం పవన్ కుమార్, అల్లి సత్యనారాయణ ,నన్నేరు రాంప్రసాద్ ,పిన్నెల్లి పాండురంగారావు, నరసింహారావు, నారాయణరావు, ప్రభాకర్, శ్రీనివాసరావు, గుడిపూడి భాను ప్రకాష్ , మధుసూదన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు తక్షణ సౌకర్యాల కల్పనకు ఎమ్మెల్యే రాజగోపాల్ ఆదేశాలు



- జగ్గయ్యపేటలో ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

**జగ్గయ్యపేట జులై 30 మనం న్యూస్ః** జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్సీ బాలుర (హాస్టల్)ను ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్లో తీవ్రమైన తాగునీటి సమస్య కారణంగా పలువురు విద్యార్థులు పాఠశాలకు హాజరు కాలేకపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. జిల్లా కలెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ అధికారులతో మాట్లాడి కొత్త బోరు మంజూరు చేయించారు. పనులు ప్రారంభించేందుకు సమయం పట్టే అవకాశం ఉండటంతో జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్తో కూడా మాట్లాడి, బోరు తవ్వకం పనులను అత్యవసరంగా చేపట్టాలని ఆదేశించారు. అలాగే హాస్టల్లో సుమారు 149 మంది విద్యార్థులు ఉండగా, సరిపడా వసతి లేక ఇరుకుగా పడుకోవడం, కొందరు గోడల అరలపై నిద్రించాల్సిన పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్తో చర్చించి, హాస్టల్లో ఉన్న ఏ ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయాన్ని పక్కనున్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్కు మార్చి, ఆ స్థలాన్ని విద్యార్థుల వసతి కోసం వినియోగించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో విద్యార్థులకు సౌకర్యవంతమైన నిద్ర వసతి కల్పించే చర్యలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా, ఈ హాస్టల్కు చాలా కాలంగా వంట మనిషి (కుక్) లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి డిప్యూటేషన్ లేదా బదిలీ ద్వారా వీలైనంత త్వరగా కుక్ను నియమించాలని సూచించారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారు. విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు, వసతి సౌకర్యాలను మెరుగుపరచడం, కుక్ నియామకానికి చర్యలు చేపట్టడం పట్ల విద్యార్థులు ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రాజకుమార్, హెచ్ ఎం నాగేశ్వరరావు, కరుణాకర్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పంట బీమాను పునరుద్ధరించాలి

- కౌలు రైతులకు కూడా 'అన్నదాత సుఖీభవ' వర్తింపజేయాలి
- జగన్ ప్రభుత్వ తరహాలోనే ఉచిత పంట బీమా అమలు చేయాలి
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట జులై 30 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులపై అదనపు ఆర్థిక భారం మోపకుండా గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అమలు చేసిన విధంగానే ఉచిత పంట బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అలాగే కౌలు రైతులకు కూడా'అన్నదాత సుఖీభవ' పథకాన్ని వర్తింపజేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. పెనుగంచిప్రోలు మండలంలోని పత్తి పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం రైతుల తరపున పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించి, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు అదే సీజన్లో పరిహారం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతులే పంట బీమా ప్రీమియం చెల్లించాలని నిర్ణయించడం వల్ల చిన్న, సన్నకారు రైతులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని విమర్శించారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు, సాగు ఖర్చుల పెరుగుదల, ఎరువుల కొరత వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో బీమా ప్రీమియం కూడా రైతులే భరించాలనడం అన్యాయమన్నారు. పంట నష్టపోతే తగిన పరిహారం అందుతుందనే నమ్మకం కూడా రైతుల్లో లేకపోవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారిపై అదనపు భారం మోపడం సరికాదన్నారు. అలాగే, భూమి కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలు రైతులను కూడా 'అన్నదాత సుఖీభవ' పథకంలో చేర్చి ప్రభుత్వ సహాయాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్నదాతలందరికీ సమాన న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో జగన్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉచిత పంట బీమా, సకాలంలో పరిహారం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిందని, అదే విధానాన్ని తిరిగి అమలు చేయాలని తన్నీరు నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థినులతో మానవ అక్రమరవాణాపై న్యాయ విజ్ఞాన సదస్సు

- బార్ అసోసియేషన్ సెక్రెటరీ చెరుకుమల్లి రామారావు

**నందిగామ,జులై30(మనం న్యూస్):** ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నందిగామ మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ మరియు 16వ అదనపు జిల్లా జడ్జి పి.శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు విద్యార్థినులతో మానవ అక్రమ రవాణాపై బార్ అసోసియేషన్ సెక్రెటరీ చెరుకుమల్లి రామారావు అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సుఏర్పాటు చేసారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వి.సత్య లక్ష్మి ప్రసన్న పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించినారు. తప్పుడు ప్రకటనలను చూసి మోసపోవద్దు అని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ అందించే ఉచిత న్యాయ సేవలు గురించి వివరించినారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ శివరామకృష్ణ, ఏజిపిజి వెంకటరత్నం, న్యాయవాదులు షేక్ ఆజాద్, కే.మౌలేశ్వరరావు, వై.రామారావు, కె.అప్పాజీ, ఎం.శ్రీనివాసరావు,రిటైర్డ్ కెవిఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు మరియు సోషల్ వర్కర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో నిస్సాన్ సంస్థ నూతన టెక్టన్ ఎస్యూవీని కార్ ఆవిష్కరణ

**గుంటూరు: జూలై 30 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరులో కాకాని రోడ్డు లో నిస్సాన్ టెక్టన్ ఎస్యూవీ బుకింగ్స్ ప్రారంభించినట్లు సేల్స్ మేనేజర్ సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక గుంటూరు ఆటోనగర్ రోడ్డులోని నిస్సాన్ షోరూం నందు నిస్సాన్ సంస్థ సరికొత్త 'టెక్టన్ ఎస్యూవీని కార్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ నిస్సాన్ సంస్థ తన సరికొత్త 'టెక్టన్' (ఖీఃజ్ఞ్ఞౕ) ఎస్యూవీని అధికారికంగా పరిచయం చేస్తూ బుకింగ్స్ ప్రారంభించింది. అత్యాధునిక డిజైన్, శక్తివంతమైన టర్బో పెట్రోల్ ఇంజిన్లు, ఆధునిక సాంకేతిక ఫీచర్లతో ఈ వాహనం వినియోగదారులను ఆకట్టుకునేలా రూపొందించారు. ఈ ఎస్యూవీ ఖీ280 టర్బో మరియు ఖీ160 టర్బో ఇంజిన్ ఆప్షన్లలో లభించనుంది. మొత్తం 6 వేరియంట్లు మరియు 11 రంగుల ఎంపికలు అందుబాటులో ఉంటాయి. ప్రారంభ ధర సుమారు ౠ10.49 లక్షల నుంచి ౠ18.59 లక్షల వరకు



ఉంటుందని సంస్థ వెల్లడించింది.మొదటి 10 వేల బుకింగ్స్ చేసిన వినియోగదారులకు 5 సంవత్సరాల నిస్సాన్ కేర్ లాయల్టీ ప్రోగ్రామ్ ప్రత్యేకంగా అందించనున్నట్లు తెలిపింది. వాహన డెలివరీలు జూలై 20 నుంచి ప్రారంభం కానున్నాయి. నిస్సాన్ ఎస్యూవీ ప్రయాణంలో 75 ఏళ్ల వారసత్వాన్ని గుర్తు చేస్తూ ఈ కొత్త మోడల్ను మార్కెట్లోకి తీసుకొచ్చింది అని వినియోగదారులు దీనిని టెస్ట్ డ్రైవ్ చేసి బుక్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిస్సాన్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వమే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం

- పిట్టల శ్రీదేవి,ఏఎంసి,ఛైర్మన్

**నందిగామ,జులై30(మనం న్యూస్):** పేపర్ లీక్లు, పరీక్షల్లో అక్రమాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కఠినమైన చట్టాలు అమలు చేస్తున్నాయని మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి చెప్పారు. గడచిన కాలంలో జరిగిన పరిణామాలు మరలా పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కొన్ని కఠినమైన చర్యలు తీసుకున్నాయని ఆమె వివరించారు. అవి నేరస్థులకు గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్ష, వ్యక్తిగత నేరస్థులకు రూ.50 లక్షల వరకు జరిమానా, సంఘటిత పేపర్ లీక్ ముఠాలకు రూ.10 కోట్ల వరకు జరిమానా,ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా వేగవంతమైన విచారణ జరిగేలా చర్యలు,నిజాయితీగా చదివే విద్యార్థులకు న్యాయం ప్రతిభకు రక్షణ అందేలా చట్టాలు అమలు జరుగుతాయని ఆమె వివరించారు. సమస్య ఏదైనా... పరిష్కారం మోదీ ప్రభుత్వమే.ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా చారిత్రాత్మక చట్టాలను తీసుకొస్తున్న ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ. ప్రభుత్వ నియామక పరీక్షల్లో పేపర్ లీక్లను అరికట్టేందుకు కేంద్ర స్థాయిలో తీసుకొచ్చిన తొలి సమగ్ర చట్టం మోదీ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం అని శ్రీదేవి తెలియపర్చారు.



# చంద్రబాబుకు రైతుల పట్ల కనికరం,దయ లేవు

- కూటమి ప్రభుత్వంలో రైతన్నలు కుదేలవుతున్నారు
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు.

**కంచికచర్ల,జులై30(మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లాలో మినుము పంటకు ఇన్సూరెన్స్ లేదని చెప్పటం అత్యంత దుర్మార్గం ఎకరానికి రూ. 35 వేలు పెట్టుబడి పెట్టి - పంటలు ఎండిపోయి రైతులు పూర్తిగా నష్టపోయారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు. కంచికచర్ల మండలం లోని మొగులూరు, అమరవరం గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతున్నలతో మాట్లాడి వారు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిష్కరించాలని మండల రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన జగన్ మోహన్ రావు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల పంటలకు పూర్తిగా ఈ క్రాఫ్ చేయించి ఇన్సూరెన్స్ ప్రభుత్వమే కట్టి - నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ అదే పంట కాలంలో అందజేసేది. గతంలో రైతు భరోసా కేంద్రాల్లోనే రైతులకు అవసరమైన అన్ని సేవలు లభించేవి. కానీ నేడు చంద్రబాబు ప్రభుత్వంలో రైతన్నలు కార్యాలయాల చుట్టూ తిరిగి మీ- సేవ కేంద్రాల చుట్టూ తిరిగి వ్యవసాయ అధికారులను వేడుకుంటున్న... కనీసం పట్టించుకున్న పాపానపోవడం లేదు. పెసర పంటకు ఇన్సూరెన్స్ కట్టే ఆప్షన్ ఇచ్చి - మినుము పంటకు ఇన్సూరెన్స్ కట్టే ఆప్షన్ లేదని వ్యవసాయ అధికారులు చెప్పటం -- వారి పని తీరుకుని నిదర్శనం. ఎన్టీఆర్ జిల్లాలోనే అపరాలు, మినుములు, పెసలు, శనగలు పెద్ద ఎత్తున పండించే కంచికచర్ల మండలం లోనే మినుముకు ఇన్సూరెన్స్ ఆప్షన్ ఇవ్వకపోవడం ఏంటి ??.. కొంతమంది రైతులు మినుములు వేసి పెసలు పంటగా అబద్ధం చెప్పి ఈ క్రాఫ్ చేయించుకునే దుస్థితికి రైతులు దిగజార్చారు. కంచికచర్ల మండలంలో 35 వేల ఎకరాల్లో మినుము పంట వేసిన రైతుల పరిస్థితి ఏమిటి ??... ఇప్పుడు వారికి దిక్కు ఎవరు ??.. వన్ కట్టాలని- దానికి రేపే ఆఖరి తేదీ అని ఇప్పటివరకు రైతులకు కనీసం వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించకుండా... పూర్తిస్థాయిలో రైతులు ఈ క్రాఫ్ - ఇన్సూరెన్స్ లు కట్టక ముందే... రేపే లాస్ట్ డేట్ అంటే... వారి పరిస్థితి ఏమిటి ???.. జిల్లా కలెక్టర్, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి... ఇన్సూరెన్స్ కట్టే సమయాన్ని పొడిగించాలని... రైతులకు సమయం ఇవ్వాలని... అదేవిధంగా మినుముకు ఇన్సూరెన్స్ కట్టే ఆప్షన్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కు గిట్టుబాటు ధర లేక... రైతులు తమ పంటను దళారులకు తెగనమ్ముకున్నాక రైతులు తమ దగ్గర ఉన్న పంటను పూర్తిగా అమ్ముకున్నాక దళారులకు మేలు జరిగేలా అప్పుడు పంటకు ధర పెంచి వారికి మేలు చేస్తున్నారు పంట పండించిన రైతును మోసం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఎరువులు, యూరియా రేట్లు కట్టకు సుమారు రూ.600 వరకు పెరగటంతో పంట ఖర్చు పూర్తిగా పెరిగిపోయి ఎరువులు దొరక్క బ్లాక్ మార్కెట్ లో కొనుక్కునే పరిస్థితికి రైతును దిగజార్చారు. రైతులకు అవసరమైన ఏ సదుపాయాలను కూడా చంద్రబాబు ప్రభుత్వం కల్పించడం లేదు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించివాస్తవ పరిస్థితులను గ్రహించి రైతులకు మేలు జరిగేలా పనిచేయాలని ప్రభుత్వానికి నివేదికలు పంపి నష్టపోయిన రైతుకు పరిహారం అందాలే చూడాలని... లేకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ఉద్యమం చేస్తుందని హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల రైతులు, పాల్గొన్నారు



# ఎరువుల షాపుల్లో ఏవో ఆకస్మిక తనిఖీలు



విస్సన్నపేట, జులై30(మనం న్యూస్)ః విస్సన్నపేట మండలం చంద్రుపట్లలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి తనిఖీ చేశారు. యూరియా, డీఏపీ నిల్వాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువుల విక్రయాలను తప్పనిసరిగా ఏపీఎంఎస్ యాప్ ద్వారా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. నిబంధనలు పాటించకుండా యాప్లో నమోదు చేయని ఎరువుల దుకాణాలు వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని ఏవో హెచ్చరించారు.

# పుల్లూరులో వేగంగా భూ సర్వే పరిశీలన



- **రైతుల సమక్షంలో హద్దుల నిర్ధారణ**
- **అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు**

**పుల్లూరు (మైలవరం), జూలై 30 (మనం న్యూస్)ః** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పుల్లూరు గ్రామంలో భూ సర్వే పనులను రెవెన్యూ అధికారులు గురువారం పరిశీలించారు. గ్రామంలోని రైతుల సమక్షంలో భూముల హద్దులను గుర్తిస్తూ సర్వే ప్రక్రియను నిర్వహించారు.సర్వే సందర్భంగా భూ రికార్డులు, ఫీల్ మ్యాపులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో హద్దులను నిర్ధారించారు. సరిహద్దులపై రైతులకు ఉన్న సందేహాలను అధికారులు నివృత్తి చేసి, అభ్యంతరాలు ఉన్నచోట నిబంధనల మేరకు విచారణ చేపట్టి పరిష్కరిస్తామని తెలిపారు.భూ రికార్డులను పారదర్శకంగా రూపొందించి, భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా సర్వే నిర్వహిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచి సర్వే బృందాలకు సహకరించాలని సూచించారు. సర్వే పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి, భూ వివరాలను ఆన్లైన్ రికార్డులతో అనుసంధానం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు మాగంటి వీరాంజనేయులు చౌదరి సర్వేరు వెలగలేటి వేణుగోపాల సాయి తదితరులు పాల్గొన్నారు

# విక్టోరియా కళాశాలలో మహిళా భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన కల్పించిన నల్లపాడు పోలీసులు

**గుంటూరు జూలై 30 (మనం న్యూస్ ప్రతినిధి)ః** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీస్ ఆదేశాలు తో సౌత్ డీస్పీ పర్యవేక్షణ లో నల్లపాడు సీఐ మరియు ఎస్ ఐ మధు పవన్ సంకల్పం ప్రోగ్రాం లో భాగంగా మహిళల భద్రత, విద్యార్థినుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత కల్పించే ఉద్దేశంతో నల్లపాడు పోలీసులు గురువారం విక్టోరియా కళాశాల, నల్లపాడులో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, మారుతున్న సామాజిక పరిస్థితుల్లో మహిళలు, విద్యార్థినులు తమ హక్కులు, రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. మహిళలపై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, వేధింపులను ఎలా ఎదుర్కోవాలి,పోలీసుల సహాయాన్ని ఎలా పొందాలనే అంశాలపై విద్యార్థినులకు వివరించారు.అదేవిధంగా మహిళా రక్షణ చట్టాలు,గుడ్ టచ్-బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఆపద సమయంలో భయపడకుండా వెంటనే 112/100కు కాల్ చేయాలని,లేదా శక్తి యాప్ ద్వారా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా వాటిని దాచిపెట్టకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,నల్లపాడు ఎస్ ఐ మధుపవన్, మరియు పోలీస్ సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.ల



# డ్రగ్స్ వద్దు బిడ్డ థియేట్రికల్ యాడ్ ఫిల్మ్‌కు క్లాప్ కొట్టిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

- **డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం**
- **పోలీసు శాఖ సమన్వయంతో విస్తృత చర్యలు**
- **డ్రగ్స్ వద్దు బిడ్డ థియేట్రికల్ యాడ్ ఫిల్మ్ చిత్రీకరణ ప్రారంభం**



గుంటూరు తెనాలి జూలై 30 (మనం న్యూస్ ప్రతినిధి)ః యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా చైతన్యపరిచే లక్ష్యంతో



రూపొందిస్తున్న 'డ్రగ్స్ వద్దు బిడ్డ' థియేట్రికల్ యాడ్ ఫిల్మ్ చిత్రీకరణను గురువారం తెనాలి గాంధీచౌక్ కూడలిలో ఘనంగా ప్రారంభించారు. సినీ దర్శకుడు దిలీప్ రాజా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సందేశాత్మక లఘు చిత్రానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించగా,రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ కెమెరా స్విచ్ ఆన్ చేసి తొలి సన్నివేశాన్ని ప్రారంభించారు.సీనియర్ సినీ నటుడు నరసింహ రాజు పాల్గొన్న సన్నివేశంతో చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ మాట్లాడుతూ,రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం,పోలీసు శాఖ సమన్వయంతో విస్తృత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, కొనుగోలు, వినియోగం ,నిల్వ,రవాణా, సరఫరా వంటి నేరాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ఎనిమిది నెలల్లో డ్రగ్స్ సంబంధిత కార్యకలాపాల్లో పాల్గొన్న సుమారు 450 మందిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సంకల్పం' కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు సుమారు 75 వేల మంది స్టూడెంట్స్ కి డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. డ్రగ్స్ యువత భవిష్యత్తుతో పాటు కుటుంబాలు, సమాజాన్నీ తీవ్రంగా ప్రభావితం చేస్తాయని పేర్కొన్న ఎస్పీ,ఇప్పటికే పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఇప్పుడు థియేట్రికల్ యాడ్ ఫిల్మ్ ద్వారా మరింత విస్తృతంగా ప్రజలకు ఈ సందేశాన్ని చేరవేస్తున్నామని తెలిపారు. సామాజిక బాధ్యతతో రూపొందుతున్న, ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించి,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెనాలి ఆర్డీఓ రమణి,సహాయ కమిషనర్ రామారావు,తెనాలి సీఐలు సీహెచ్.రాంబాబు, డి. రవీంద్రబాబు,ఎస్. సాంబశివరావు,షేక్ నాయబ్ రసూల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడ-మచిలీపట్నం ఆరులైన్ల రహదారికి డీపీఆర్ సిద్ధం

- **లోక్‌సభలో కేంద్రం వెల్లడి**

**విజయవాడ తూర్పు, జూలై 30 (మనం న్యూస్):** పూణే-మచిలీపట్నం జాతీయ రహదారి (ఎన్హెచ్-65) అభివృద్ధి పనులపై కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లోక్సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని, ట్రాఫిక్ అవసరాలు, కనెక్టివిటీ, డీపీఆర్లు, సాధ్యత అధ్యయనాలు, పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ప్లాన్ ఆధారంగా ప్రాజెక్టులను దశలవారీగా చేపడుతున్నట్లు కేంద్రం తెలిపింది.సంగారెడ్డి-హైదరాబాద్, హైదరాబాద్-నందిగామ మార్గాలను ఆరు లేన్లుగా విస్తరించేందుకు డీపీఆర్ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించింది. నందిగామ-విజయవాడ రహదారి అభివృద్ధి



ఇప్పటికే పూర్తయిందని పేర్కొంది. విజయవాడ-మచిలీపట్నం మార్గాన్ని ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్ హైవేగా అభివృద్ధి చేయడానికి డీపీఆర్ సిద్ధం చేసినట్లు కేంద్రం వెల్లడించింది.పూణే-సోలాపూర్, సోలాపూర్-మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో కారిడార్ అభివృద్ధికి సంబంధించి డీపీఆర్ల కోసం బిడ్లు ఆహ్వానించినట్లు తెలిపింది. మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు నుంచి సంగారెడ్డి వరకు ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్ హైవేగా ఈపీసీ విధానంలో పనులు చేపట్టినట్లు వివరించింది.అయితే ప్రాజెక్టు ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్నందున మొత్తం వ్యయం, నిధుల కేటాయింపు, పూర్తి గడువును ఈ దశలో ప్రకటించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. డీపీఆర్లు పూర్తైన తర్వాత సాంకేతిక పరిశీలనలు, ట్రాఫిక్ అవసరాలు, పరిపాలనా అనుమతుల ఆధారంగా తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. విజయవాడ- మచిలీపట్నం మార్గంతో పాటు మొత్తం ఎన్హెచ్-65 కారిడార్ను ఆధునికీకరించి ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సమాధానంలో వెల్లడైంది.

# ఎన్డీయే రెండేళ్ల విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లండి



- వైసీపీ విషప్రచారాన్ని ప్రజల్లోనే తిప్పికొట్టండి
- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు పశ్చిమ జూలై 30 (మనంప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం పార్టీ నేతలతో సమావేశం నిర్వహించి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో నిర్వహిస్తున్న '2 ఏళ్ల అభివృద్ధి-సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.కుటుంబ సాధికార సమితి సభ్యుల నుంచి పార్టీ అన్ని స్థాయిల నాయకుల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజల్లోనే తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గతంలో రాష్ట్రాన్ని అరాచక పాలనతో వెనక్కి నెట్టిన వైసీపీ నేతలు ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త కష్టాన్ని చంద్రబాబు నాయుడు గుర్తిస్తున్నారని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అసెంబ్లీ కమిటీ, క్లస్టర్ స్థాయి నుంచి సాధారణ కార్యకర్త వరకు అందరి పనితీరును మై టీడీపీ యాప్ ద్వారా పనితీరును గుర్తిస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి పొలిట్బ్యూరో వంటి అత్యున్నత బాధ్యతలు కూడా దక్కే అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. అరాచకవాదులకు మద్దతుగా నిలుస్తున్న వైసీపీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని,పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

# తెనాలిలో పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

- రౌడీషీటర్లకు ఎస్పీ వకుల్ జిందాల్ కఠిన హెచ్చరిక
- ట్రాఫిక్, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక కార్యాచరణ



**గుంటూరు తెనాలి:జూలై30 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం తెనాలి పట్టణంలోని 1టౌన్, 3 టౌన్,తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.స్టేషన్లలోని రికార్డులు, పెండింగ్ కేసులు, శాంతిభద్రతల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, పోలీసు సేవలను మరింత ప్రజానుకూలంగా అందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తున్నారా అనే విషయాన్ని హెల్ప్డెస్క్ వద్ద స్వయంగా పరిశీలించిన ఎస్పీ, ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ తెనాలి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో మాదకద్రవ్యాల వినియోగంపై వస్తున్న ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల ప్రభావంతో సంఘవిద్రోహ చర్యలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. గత ఎనిమిది నెలల్లో ఎన్డిపిఎస్ చట్టం ద్వారా 450 మందిపై కేసులు పెట్టడం జరిగింది. 13 మందిపై పిడి యాక్ట్ నమోదు చేశామన్నారు .రౌడీలకు ప్రతివారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నా మన్నారు. సంకల్పం ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో 300 వరకూ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించి,వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తామని, అయినప్పటికీ మార్పు రాకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజల సహకారంతో నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా నియంత్రించి జిల్లాలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమిపాలన



**పెనుగంచిప్రోలు, జూలై 30: మనం న్యూస్:** ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజాసంక్షేమ ధ్యేయంగా కూటమిపాలన సాగుతోందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 45 రోజుల 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం పెనుగంచిప్రోలు మండలంలోని పెనుగంచిప్రోలు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.గ్రామంలోని 172, 173 బూత్ల పరిధిలోని వడ్డెరపల్లి, పద్మశాలీల బజారు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలితాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే, ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలు తీరు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి, ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అవసరాలు, విజ్ఞప్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, సొసైటీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ, క్లస్టర్ ఇన్చార్జి చుంచు రమేష్బాబు, జిల్లేపల్లి సుధీర్బాబు, గజ్జి కృష్ణమూర్తి, పెనుగొండ గోపాలరావు, కర్ల నాగేశ్వరరావు, కొత్తపల్లి సతీష్, నూతలపాటి కృష్ణ, వేగినీటి గోపాలకృష్ణమూర్తి, నల్లమోలు రాంప్రసాద్, లగడపాటి ప్రవీణ్, నల్లపునేని కొండ, ఉమ్మినేని పుల్లారావు,దేవరశెట్టి రాంబాబు, కర్ల కోటేశ్వరి, నంచర్ల వెంకటాచారి, కొల్లిపాక బ్రహ్మం, కనపర్తి శ్రీను, దుడ్ల వెంకటేశ్వర్లు, గజం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్నినో ప్రభావాన్ని అవకాశంగా మలుచుకోవాలి



- ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి
- సంప్రదాయ వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి
- సాగు చేస్తున్న ప్రతి రైతు పంటల బీమా పథకంలో తప్పనిసరిగా చేరాలి
- జిల్లా కలెక్టర్ సి యం సాయి కాంత్ వర్మ

**గుంటూరు, జూలై 30: (మనం న్యూస్ ప్రతినిధి):** ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న పరిస్థితుల్లో రైతులు ప్రస్తుత పరిస్థితులను సంక్షోభంగా భావించకుండా, ఒక అవకాశంగా మలచుకోవాలని జిల్లాలోని రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు .గురువారం కలెక్టరేట్ లోని వి సి హాల్లో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటరత్నం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి లతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రకృతి వ్యవసాయం,తక్కువ పెట్టుబడితో కూడిన సాగు విధానాల వైపు రైతులు మళ్లాలని ఆయన కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారాన్ని కాపాడటంతో పాటు సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చని,తద్వారా రైతులు దీర్ఘకాలంలో ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూసారం ,నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పంటల సాగులో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే వర్షపాతం,నీటి లభ్యత తగ్గిన పరిస్థితుల్లో సంప్రదాయ వరి సాగుపైనే ఆధారపడకుండా,తక్కువ నీటితో సాగు చేయగల ఇతర ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం తదితర కారణాలతో పంటలకు నష్టం వాటిల్లినప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పంటల బీమా పథకం ఎంతో కీలకమన్న కలెక్టర్, జిల్లాలో పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు పంటల బీమా పథకంలో చేరాలని సూచించారు.ఎల్నినో ప్రభావంతో ఏర్పడే ప్రతికూల వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు,వాతావరణ సమాచారం,పంటల ఎంపిక, పంట బీమా తదితర అంశాలపై సలహాలు,సూచనలు అందించేందుకు వ్యవసాయ అధికారులు సిద్ధం గా ఉంటారని, రైతులకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఎల్నినో ప్రభావంతో ఎదురవుతున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలు మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం లో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్

**గుంటూరు, జూలై 30 : (మనం న్యూస్ ప్రతినిధి):** ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు.ఈ పోస్టర్ ను షాడోస్ మరియు వెట్టి చాకిరి విమోచన కోయిలేషన్ సంస్థ తయారు చేసింది.మానవ అక్రమ రవాణా నిరోధక అవగాహన కార్యక్రమం ఎంతో అవసరం అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ.గాయత్రి దేవి,షాడోస్ మరియు వెట్టి చాకిరి విమోచన కోయిలేషన్ సంస్థ ప్రతినిధులు ఏ.రాజ సాల్మన్,భాగ్యలక్ష్మి, అలేఖ్య, పావని, డిబిఆర్సి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 13న స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభం



గుంటూరు, జూలై 30 : (మనం న్యూస్ ప్రతినిధి)ః స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఆగస్టు 13వ తేదీన జరగనున్నాయని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. వివిధ అంశాలపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయుటకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయి స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గోవు మృతి

- అధికారుల నిర్లక్ష్యమే కారణం: మల్లాది విష్ణు



విజయవాడ, సెంట్రల్ జూలై 30 (మనం న్యూస్): విజయవాడ నగరంలోని సీతన్నపేట స్విమ్మింగ్ పూల్ సమీపంలో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్కు గురై ఓ గోవు మృతి చెందింది. సమాచారం అందుకున్న సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఘటనాస్థలానికి చేరుకుని మృతి చెందిన గోవుకు నివాళులర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. విజయవాడ నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయ లోపం, అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపించారు. ప్రమాదకరంగా వంగిపోయిన ట్రాన్స్ఫార్మర్, పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సీతన్నపేట స్విమ్మింగ్ పూల్ వద్దకు ప్రతిరోజూ చిన్నారులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, ఇలాంటి రద్దీ ప్రాంతంలో విద్యుత్ ప్రమాదం జరగడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలను అత్యవసరంగా తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రతను విస్మరించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి వెంకన్న, పిల్ల దుర్గారావు, కృష్ణ గో సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడారిని తలపిస్తున్న మునేరు

- త్రాగునీటికి తప్పని తిప్పలు

నందిగామ,జులై30(మనం న్యూస్)ః నందిగామ శివారులోని మునేరు నది పూర్తిగా ఎండిపోవడంతో ఎడారిని తలపించే పరిస్థితి నెలకొంది. ఆగస్టు నెల సమీపిస్తున్నప్పటికీ చుక్క నీరు కూడా రాకపోవడంతో ఈ ఏడాది పట్టణానికి తాగునీటి సమస్యలు తప్పవని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుణుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిసి మునేరులో నీటి ప్రవాహం రావాలని, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తీరాలని దేవుళ్ళకు పూజలు చేస్తూ స్థానికులు కోరుతున్నారు.



# విద్యార్థుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- నందిగామ బాలుర వసతిగృహంలో మెటీరియల్ పంపిణీ
- రూ. కోటి నిధులతో వసతి గృహాల అభివృద్ధి
- ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి
- విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు..



నందిగామ,జులై30(మనం న్యూస్)ః నందిగామ అశోక్నగర్లోని సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహంలో నిర్వహించిన విద్యార్థుల మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నివసిస్తున్న 63 మంది విద్యార్థులకు స్వెట్టర్, నైట్ డ్రెస్, బ్లాంకెట్, టర్కీ టవల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, 'తల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి' అని విద్యార్థులకు సూచించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గం లోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి కోసం రూ. కోటి నిధులు కేటాయించి మరమ్మత్తు పనులను పూర్తి చేయడం ద్వారా విద్యార్థులకు మెరుగైన వసతి, విద్యా వాతావరణం కల్పించామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ సదుపాయాల పట్ల ఆనందం వ్యక్తం చేసిన వసతి గృహ విద్యార్థులు, తమకు అవసరమైన మెటీరియల్తో పాటు వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహ సిబ్బంది, కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు



- నందిగామ నియోజకవర్గంలో 50 మంది లబ్ధిదారులకు రూ.40.41 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

నందిగామ,జులై30(మనం న్యూస్)ః కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ బాబు జగజీవన్ రామ్ భవనంలో గురువారం కూటమి నేతలతో కలిసి నందిగామ నియోజకవర్గానికి చెందిన 50 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.40,41,060 విలువైన చెక్కులను నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమం పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన పరిస్థితులకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు నేరుగా చెక్కులు అందజేయడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని, కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతోందని కూటమి నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 31న విజయవాడ తూర్పులో ప్రత్యేక గ్రీవెన్స్



- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,జూలై, 30,(మనం న్యూస్)ః ఈ నెల 31వ తేదీ శుక్రవారం విజయవాడ తూర్పు నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం పటమట ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ సమీపంలోని నళ్లూరివారి కళ్యాణ మండపంలో జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని స్థానిక ప్రజల నుంచి అధికారులు అర్జీలను ఉదయం 10 గంటల నుంచి స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# ఇంద్రకీలాద్రికి పోటెత్తిన మహిళా భక్తులు





**ఆషాఢ సారె 17వ రోజు..**

**విజయవాడ, ఇంద్రకీలాద్రి జూలై 30 (మనం న్యూస్):** ఆషాఢ మాస సారె ఉత్సవాల్లో భాగంగా గురువారం 17వ రోజు ఇంద్రకీలాద్రిపై మహిళా భక్తుల రద్దీ విశేషంగా పెరిగింది. శ్రీ కనకదుర్గమ్మ ను ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, సారెలతో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. దేవస్థానం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు 39 సారె బృందాలు ఇంద్రకీలాద్రికి చేరుకోగా, మొత్తం 16,976 మంది భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు. సారె బృందాలుగా వచ్చిన భక్తులకు దేవస్థానం ఉచిత దర్శనం, ఆశీర్వచనం కల్పించి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆషాఢ మాస ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
















## అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.2.25 లక్షల విరాళం



**విజయవాడ, ఇంద్రకీలాద్రి జూలై 30 (మనం న్యూస్):** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి, ఉచిత ప్రసాదాల పంపిణీ కోసం భీమవరం ఏఎస్ఆర్ నగర్కు చెందిన వెంకట దుర్గా శిరీష రూ.2.25 లక్షల విరాళాన్ని సమర్పించారు. ఆలయ అధికారులు, అర్చక స్వాముల సమక్షంలో ఆమె భక్తిశ్రద్ధలతో విరాళాన్ని అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతకు అమ్మవారి దర్శనం కల్పించి వేద ఆశీర్వచనం అమ్మవారి ప్రసాదాలు, శేష శాస్త్రం అందించి కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు భక్తులు అందిస్తున్న విరాళాలు ఎంతో తోడ్పడుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## 2026 ఖరీఫ్కి సంబంధించి ఆంధ్రప్రదేశ్లోని తొమ్మిది జిల్లాల్లో పీఎంఎఫ్బీవైని అమలు చేసే బీమా భాగస్వామిగా ఎంపికైన టాటా ఏఐజీ

**ఏలూరు,జులై,30,(మనం న్యూస్):** 2026 ఖరీఫ్ సీజన్కి సంబంధించి ఆంధ్రప్రదేశ్లోని తొమ్మిది జిల్లాల్లో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను (పీఎంఎఫ్బీవై) బీమా భాగస్వామిగా టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ అమలు చేయనుంది. అనకాపల్లి, బాపట్ల, చిత్తూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కృష్ణ, కర్నూలు, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలు వీటిలో ఉన్నాయి. స్కీము కింద నోటిఫై చేసిన పంటలను సాగు చేస్తున్న రైతులను పథకంలో ఎన్రోల్ చేసేందుకు టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తోడ్పాటు అందిస్తుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పంట సంబంధ రిస్కుల నుంచి ఎదురయ్యే ఆర్థిక ప్రభావాలను అధిగమించేందుకు, జీవనోపాధిని సంరక్షించుకునేందుకు పీఎంఎఫ్బీవైలో చేరడం వల్ల రైతులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుంది. బ్యాంకులు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీ) లేదా నేరుగా అధికారిక పీఎంఎఫ్బీవై వెబ్సైట్ ద్వారా రైతులు ఎన్రోల్ చేసుకోవచ్చు. అలాగే కటాఫ్ తేదీలోగా తమకు వర్తించే ప్రీమియంను చెక్ చేసుకుని, ఎన్రోల్మెంట్ ప్రక్రియను పూర్తి చేయొచ్చు. ప్రకృతి వైపరీత్యాలు, కీటకాలు, వ్యాధుల వల్ల తలెత్తే పంట నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా పీఎంఎఫ్బీవై పంట బీమా పథకాన్ని అందిస్తున్నాయి.

## బొమ్ములూరు దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్,నిధులనుండి 10 లక్షలు విరాళం

**మచిలీపట్నం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అభివృద్ధి కోసం**

**దీపక్ నెక్స్ జెన్ యాజమాన్యాన్ని అభినందించిన జిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు**

Deepak NEXGEN Nutrition Empowered

హనుమాన్ జంక్షన్,జులై,30,( మనం న్యూస్ ): మచిలీపట్నంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (డిఐసిసి) కోసం బొమ్ములూరు దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సి.ఎస్.అర్ నిధులనుండి .10 లక్షల రూపాయలు అందించింది .హనుమాన్ జంక్షన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లొద్దాని రమేష్ చేసిన అభ్యర్థనను పరిశీలించిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం సానుకూలంగా స్పందించారు. జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ (డిఐసిసి)లో యాక్టివ్ ఎల్ఈడీ స్క్రీన్ల కొనుగోలుకు సి.ఎస్.ఆర్ నిధుల కింద పది లక్షల రూపాయలు విరాళంగా అందించారు.ఈ మేరకు దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ అడుసుమిల్లి చైతన్య వాసు (మున్నా బాబు) గురువారం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వి.విద్యాసాగర్ నాయుడుకు మచిలీపట్నంలో కలిసి రూ.10 లక్షలు చెక్కు అందించారు. ఆధునిక సాంకేతిక సదుపాయాలతో జిల్లా కమాండ్ సెంటర్ను మరింత బలోపేతం చేయడంలో ఈ నిధులు ఉపయోగపడనున్నాయి. పోలీసు శాఖ ఆధునికీకరణకు ప్రైవేట్ సంస్థలు ఇఖిఖ ద్వారా అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నెక్స్ జెన్ యాజమాన్యాన్ని అభినందించారు.

# సమృద్ధిగా ఎరువులు.. సజావుగా సరఫరా



- ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా పారదర్శకంగా పంపిణీ
- జిల్లాలో అందుబాటులో 8,185 మెట్రిక్ టన్నుల యూరియా
- క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు
- ఏ సమస్య ఉన్నా కాల్ టు కలెక్టర్ 91549 70454
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,జూలై, 30,(మనం ప్రతినిధి):** ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన ఎరువులు ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందేలా జిల్లా యంత్రాంగం పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగుతోందని.. అన్నదాత అవసరాలకు అనుగుణంగా పారదర్శక విధానంతో ఎరువులను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం తిరువూరులో ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, సరఫరా పరిస్థితి, రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ప్రస్తుత అవసరాలను తీర్చేందుకు జిల్లాలో తగినంత ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. పీఏసీఎస్ల వద్ద 3,319 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ఎరువుల విక్రేతల వద్ద 4,866 మెట్రిక్ టన్నులు మేర యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా పీఏసీఎస్ల వద్ద 816 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ఎరువుల విక్రేతల వద్ద 773 మెట్రిక్ టన్నుల డీఏపీ అందుబాటులో ఉందన్నారు. ఏ ఒక్క రైతూ ఇబ్బందిపడకుండా ఏర్పాట్లు చేశామని, వేసిన పంటకు అనుగుణంగా ఎరువులను సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఏపీ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీఎయిమ్స్) యాప్ ద్వారా ఎరువులకు సంబంధించిన సేవలతో పాటు సమగ్ర వ్యవసాయ సేవలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. నిరంతర పర్యవేక్షణతో ఎరువుల సరఫరాలో ఎక్కడా ఇబ్బంది అనేది లేకుండా చూడాలని జిల్లాస్థాయి అధికారులతో పాటు ప్రత్యేక అధికారులు, క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ 2 నుంచి 3 ఎరువుల దుకాణాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని స్పష్టం చేశామన్నారు. యూరియా, ఇతర ఎరువుల శాస్త్రీయ సమతుల్య వినియోగంతో పాటు ఏపీ ఎయిమ్స్ యాప్, పంట వైవిధ్యం, నానో ఎరువులు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితరాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎరువులు పక్కదారి అనే మాట రాకూడదని.. చెక్పోస్టులు ఏర్పాటు చేసి, ప్రత్యేక బృందాలు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎరువుల సరఫరా, పంపిణీ లేదా ఇతర వ్యవసాయ సంబంధిత సమస్యలు ఎదురైన సందర్భంలో రైతులు కాల్ టు కలెక్టర్ నంబర్ 91549 70454కు సంప్రదించి తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు. ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అనంతరం కలెక్టర్ లక్ష్మీశ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ తిరువూరు బోర్డర్ చెక్పోస్టును సందర్శించారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట తిరువూరు ఆర్డీవో ఎ.కుమార్, తహసీల్దార్ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# వర్షపు నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- వి.యం.సి.ఇన్చార్జి కమిషనర్ ఏ. రవీంద్రరావు



**విజయవాడ, జూలై, 30,(మనం న్యూస్):** విజయవాడలో వర్షపు నీరు నిల్వలు లేకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వియంసి ఇంచార్జీ కమిషనర్ ఏ.రవీంద్రరావు అన్నారు.విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఏ. రవీంద్రరావు, అడిషనల్ కమిషనర్ ఎస్ డి ఎస్ డబ్ల్యు కే శకుంతల గురువారం సాయంత్రం నగరంలో వర్షాల నేపథ్యంలో నీరు నిలిచే అవకాశం ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారితో కలిసి బెంజ్ సర్కిల్ నుంచి పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లో బ్రిడ్జి వరకు పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ, ఎక్కడా వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట వెంటనే డీ-వాటరింగ్ పంపులను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఫీల్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.అదనపు కమిషనర్ (ఎస్డిఎస్డబ్ల్యూ) కే. శకుంతల సర్కిల్-3 పరిధిలో వర్షపు నీటి నిలువ ఉండే ప్రాంతాలను పరిశీలించి, నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పారిశుద్ధ్య విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్నినో పరిస్థితులను తెలివిగా అధిగమించాలి





- తాగునీటికే తొలి ప్రాధాన్యత - వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి పెట్టాలి
- ప్రతి పంటకు పీఎం ఫసల్ బీమా యోజనలో తప్పనిసరిగా నమోదు కావాలి
- జిల్లా కలెక్టర్, సాగునీటి సలహా మండలి చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీశ

**విజయవాడ: జూలై 30,(మనం న్యూస్):** జిల్లా కలెక్టర్, సాగునీటి సలహా మండలి చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షతన గురువారం విజయవాడ కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు 5వ సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఖరీఫ్-2026 సీజన్లో సూపర్ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో కృష్ణా తూర్పు డెల్టా ఆయకట్టుకు నీటి లభ్యత, పంపిణీ, సాగు ప్రణాళికలపై జలవనరుల శాఖ అధికారులు, సాగునీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, సూపర్ ఎల్నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల రాష్ట్రంలో నీటి వనరులపై తీవ్ర ప్రభావం ఏర్పడిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తేనే నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు. రైతు వేసిన ప్రతి పంట తప్పనిసరిగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నమోదు అయ్యేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను పూర్తిగా నివారించలేకపోయినా, బీమా ద్వారా రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఈ పథకంపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో కృష్ణా నదిపై ఉన్న శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు అత్యల్ప స్థాయికి చేరాయని తెలిపారు. అలాగే ఎగువ ప్రాంతాల్లోని ఆలమట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు కూడా పూర్తిస్థాయిలో నిండలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో జలాశయాలకు వచ్చే నీటిని తొలి ప్రాధాన్యతగా తాగునీటి అవసరాల కోసం నిల్వ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పులిచింతల ప్రాజెక్టులో సుమారు 29 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ, వినియోగించదగిన నీరు సుమారు 25 టీఎంసీలు మాత్రమేనని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే వచ్చే ఏడాది జూన్-2027 వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నీటిని జాగ్రత్తగా నిల్వ ఉంచాల్సి ఉంటుందని వివరించారు. కృష్ణా డెల్టాకు ప్రస్తుతం పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కుడి కాలువ నుంచి నీటిని విడుదల చేస్తున్నరని తెలిపారు. అయితే గోదావరి నదిలోనూ నీటి ప్రవాహం తగ్గిపోవడంతో పట్టిసీమలోని 24 పంపులను పూర్తిస్థాయిలో వినియోగించే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం 20 పంపులతో మాత్రమే నీటిని ఎత్తిపోస్తున్నట్లు వెల్లడించారు. గతంలో గోదావరి నుంచి పట్టిసీమకు 100 నుంచి 120 రోజులపాటు నీటి లభ్యత ఉండేదని, ప్రస్తుతం అది 60 నుంచి 70 రోజులకు మాత్రమే పరిమితమైందన్నారు. గోదావరిలో వరద ప్రవాహం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ముందుగా గోదావరి డెల్టా ఆయకట్టుకు నీటిని అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం కృష్ణా డెల్టాకు విడుదల చేస్తున్న నీటిని ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో సుమారు 60 లక్షలకు పైగా ప్రజల తాగునీటి అవసరాల కోసం చెరువులను నింపేందుకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజల తాగునీటి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రిజర్వాయర్లలో తగినంత నీరు లేకుండానే వరి సాగు ప్రారంభిస్తే, తర్వాత వర్షాలు లేకపోయినా లేదా జలాశయాలకు నీరు రాకపోయినా రైతుల మొత్తం పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ప్రస్తుతం వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఆరుతడి పంటలకే ప్రాధాన్యత ఇవ్వాలని, పరిస్థితులను అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన 'వేసిన ప్రతి పంటకూ.. బీమా చేయాల్సిందే' అనే అవగాహన గోడపత్రికను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ జలవనరుల శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రైతులు పంట బీమాపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.గుణకరరావు, కేఈ డివిజన్ ఈఈ బి.ఆంజనేయ ప్రసాద్, కేసీ డివిజన్ ఈఈ ఆర్.రవికిరణ్, స్పెషల్ డివిజన్ ఈఈ కె.బాబు, ఏఈఈలు జి.రాజు, కె.శ్రీనివాసరావు, ఏఈ బి.హరీష్ నాయుడు, సాగునీటి వినియోగదారుల సంఘాల సభ్యులు ఎం.ఎస్. ప్రసాద్, ఏ.ఆర్.బి. వెంకటేశ్వరరావు, కె.సునీత, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం కోసం రుసాల్ (రూసాల్ )యొక్క ఏఐ ప్లేబుక్

**విద్యా పరిశోధనను పారిశ్రామిక మేధస్సు మరియు ప్రతిభగా మార్చడం**

**విజయవాడ, జూలై ,30 (మనం న్యూస్):** భారతదేశం తన తయారీ మరియు డిజిటల్ పరివర్తన ఆశయాలను వేగవంతం చేస్తున్న తరుణంలో, యూసీ రుసాల్ (ఇ ఖ్లిఅఔ) మరియు సైబీరియన్ ఫెడరల్ యూనివర్సిటీ (ఖిఢ్ఘ) మధ్య భాగస్వామ్యం, విద్యా పరిశోధనను పారిశ్రామిక ఆవిష్కరణలుగా ఎలా మార్చవచ్చో ప్రదర్శిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (అఐ), అధునాతన లోహశాస్త్రం మరియు కార్మిక శక్తి అభివృద్ధిని కలపడం ద్వారా, ఈ సహకారం భారీ పరిశ్రమను ఆధునీకరించడానికి ఒక ఆచరణాత్మక నమూనాను అందిస్తుంది. ఈ భాగస్వామ్యానికి కేంద్ర బిందువు ఖిఢ్ఘ యొక్క సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. ఇక్కడ పరిశోధకులు మరియు ఇంజనీర్లు అల్యూమినియం ఉత్పత్తిలోని అత్యంత సంక్లిష్టమైన కొన్ని సవాళ్లకు ఏఐ-ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. ఈ సాంకేతికతలలో చాలా వరకు ఇప్పటికే పారిశ్రామిక కార్యకలాపాలలో అమలు చేయబడ్డాయి. వాటిలో, 'ఇంప్రూవ్మెంట్ ఆఫ్ హై-కరెంట్ టెక్నాలజీస్' ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేయబడిన ఎలక్ట్రోలైసిస్ సెల్స్ కోసం ప్రిడిక్టివ్ డయాగ్నోస్టిక్స్ ఒకటి. ఈ ఏఐ నమూనాలు 90% కంటే ఎక్కువ ధృవీకరించబడిన కచ్చితత్వంతో సంభావ్య సాంకేతిక అంతరాయాలను గుర్తిస్తాయి, తద్వారా ముందస్తు జోక్యానికి మరియు కార్యాచరణ విశ్వసనీయతను మెరుగుపరచడానికి వీలు కల్పిస్తాయి. పారిశ్రామిక మిల్లుల నుండి వచ్చే వైబ్రోఅకౌస్టిక్ సిగ్నల్స్ను విశ్లేషించడానికి ప్రత్యేకమైన ఏఐ అల్గారిథమ్లను ఉపయోగించడం మరో అద్భుతమైన ఆవిష్కరణ. తరచుగా 'యంత్ర వినికిడి'గా వర్ణించబడే ఈ సాంకేతికత, బాక్సైట్ ఛార్జింగ్ను ఆప్టిమైజ్ చేయడానికి, విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి మరియు కీలకమైన పరికరాల సేవా జీవితాన్ని పొడిగించడానికి సహాయపడుతుంది. తయారీ పనితీరును బలోపేతం చేయడానికి కంప్యూటర్ విజన్ను కూడా వినియోగిస్తున్నారు. పర్యావరణ భద్రతను మెరుగుపరచడానికి వీడియో అనలిటిక్స్ నిజ సమయంలో పాట్ సీలింగ్ను పర్యవేక్షిస్తుండగా, 2028 నాటికి 100కు పైగా డిజిటల్ ట్విన్లను అభివృద్ధి చేసే పని జరుగుతోంది. ఈ వర్చువల్ నమూనాలు అల్యూమినా రిఫైనరీల కోసం సరైన ఆపరేటింగ్ మోడ్లను లెక్కించడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మరియు మెరుగైన కార్యాచరణ నిర్ణయాలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడ్డాయి. ఈ భాగస్వామ్యం సాంకేతికతకు అతీతంగా, తదుపరి తరం పారిశ్రామిక నిపుణులను అభివృద్ధి చేయడం వరకు విస్తరించింది. సంయుక్తంగా స్థాపించబడిన రుసాల్ అకాడమీల ద్వారా, విద్యార్థులు లోహ పరిశ్రమకు అనుగుణంగా ఐటీ, వ్యాపారం మరియు ఆర్థిక శాస్త్రంలో ప్రత్యేక శిక్షణ పొందుతారు, మరియు పట్టభద్రులకు కంపెనీలోనే ఉద్యోగ హామీ ఉంటుంది. ఈ కార్యక్రమం అంతర్జాతీయంగా కూడా విస్తరించింది; గినియా మరియు జమైకా వంటి దేశాల విద్యార్థులు రష్యాలోని ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయాల నుండి పట్టభద్రులై, రుసాల్ యొక్క ప్రపంచవ్యాప్త కార్యకలాపాలలో ఇంజనీర్లుగా చేరుతున్నారు. ఉత్పాదకత మరియు సుస్థిరతను మెరుగుపరచడానికి తయారీదారులు డిజిటల్ సాంకేతికతలను ఎక్కువగా స్వీకరిస్తున్న భారతదేశానికి, ఈ సహకారం విద్యా పరిశోధనను పారిశ్రామిక వినియోగంతో అనుసంధానించడం యొక్క విలువను నొక్కి చెబుతుంది. అఐ-ఆధారిత ప్రక్రియ ఆప్టిమైజేషన్, డిజిటల్ ట్విన్స్ మరియు హై-స్పీడ్ రైలు కోసం అల్లాయ్ 1343, అధిక స్వచ్ఛత గల అఎలవ్ ఇ నెరటా అల్యూమినియం వంటి అధునాతన పదార్థాలు, ఆవిష్కరణలు ప్రయోగశాల నుండి భారీ-స్థాయి ఉత్పత్తికి ఎలా విస్తరించగలవో ప్రదర్శిస్తాయి.

# సఫాయి అప్నావో – బీమారీ భగావో కార్యక్రమంలో భాగంగా కాలువలో పూడికల తొలగింపు

**విజయవాడ,జూలై,30,(మనం న్యూస్):** వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేసి ప్రజారోగ్యాన్ని పరిరక్షించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం, స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 ఆధ్వర్యంలో చేపట్టిన 'సఫాయి అప్నావో - బీమారీ భగావో (యస్ఏబిబి)' ప్రత్యేక కార్యక్రమం ద్వారా స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం కల్పించామని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీస్ డాక్టర్ గోపాల నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం హెచ్ బి కాలనీ, భవానిపురం ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో కాలువల పూడికల తొలగింపు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్ మాట్లాడుతూ, గత పది రోజులుగా సఫాయి అప్నావో - బీమారీ భగావో కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ల సమన్వయంతో నగరంలోని అన్ని వార్డు పారిశుద్ధ్య, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, బయాలజిస్టు, ప్రత్యేక అధికారులు, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా చేశారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా నగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్లు నిర్వహించడం, చెత్త పేరుకుపోయే ప్రాంతాలను పూర్తిగా



శుభ్రపరచడం, వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైన్లను శుభ్రపరచడం, దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్లు, ఫాగింగ్ చేపట్టడం, ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఇంటింటికీ వెళ్లి చెత్త వేరు చేసే విధానంపై ప్రచారం చేయడం, పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరాలు, భద్రతా పరికరాల వినియోగంపై శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామని అన్నారు. మురికివాడలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి చెత్త తొలగింపు, డ్రైనేజీ శుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, సామాజిక మరుగుదొడ్ల పరిశుభ్రత, నిర్వహణను నిరంతరం పర్యవేక్షించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.

# ప్రజారోగ్యం సిబ్బందికి ప్రత్యేక సామర్థ్య వృద్ధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇంచార్జ్) డాక్టర్ ఎన్. గోపాల నాయక్**

**విజయవాడ,జూలై, 30,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికుల సామర్థ్యాన్ని పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు సురక్షితమైన పనివాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో, నాలెడ్జ్ పార్ట్నర్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (ఏఐఐఎల్.యస్.జి) సహకారంతో ప్రత్యేక సామర్థ్య వృద్ధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు కొత్త గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద గల హోటల్ పార్క్ ఎన్ లో శానిటేరీ సెక్రెటరీస్ కి, ఆశా ఫంక్షన్ హాల్, పటమట, మరియు కృష్ణ డిస్ట్రిక్ట్ రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్, గాంధీనగర్ లో పారిశుధ్య కార్మికులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇంచార్జ్) డాక్టర్ ఎన్. గోపాల నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. గోపాల నాయక్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతను పరిరక్షించడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో



విలువైనవని అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో వారు ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. విధుల నిర్వహణలో వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఈ) తప్పనిసరిగా వినియోగించాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వర్షాకాలంలో దోమల ద్వారా, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు. పారిశుద్ధ్య కార్మికుల సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆధునిక పారిశుద్ధ్య విధానాలపై అవగాహన కల్పించడం, సురక్షితమైన పనివాతావరణాన్ని



కల్పించడం ద్వారా నగరాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. రిసోర్స్ పర్సన్లు ఎన్. వెంకటేశ్వర్లు, గోపి, ఏకాంత్ నాయక్ ఘన వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల వర్గీకరణ, వ్యక్తిగత పరిశుభ్రత, భద్రతా చర్యలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమ పథకాలపై సమగ్ర శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఐ.ఎల్.జి. బృంద సభ్యులు, విజయవాడ నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇంద్రకీలాద్రిపై భక్తుల కోసం ప్రత్యేక క్యూ.. కొత్త ర్యాంప్ ఏర్పాటు

**విజయవాడ, ఇంద్రకీలాద్రి జూలై 30 (మనం న్యూస్):** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం, పూజా సేవలు అందించేందుకు ప్రత్యేక క్యూలైన్, కొత్త ర్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు దేవస్థానం ఈఓ సీనా నాయక్ తెలిపారు. గురువారం ఆలయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించిన ఆయన భక్తుల రాకపోకలపై సమీక్షించారు.పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు ప్రధాన ఆలయం గుండా వెళ్లాల్సిన అవసరం లేకుండా లక్ష్మీ గణపతి ఆలయం నుంచి సుబ్రహ్మణ్యస్వామి ఆలయం మీదుగా నేరుగా పూజా మండపాలకు చేరుకునేలా ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో రద్దీ సమయంలో భక్తులకు ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు.అలాగే భక్తుల రాకపోకలు సులభతరం చేసేందుకు కొత్త ర్యాంప్ నిర్మాణంతో పాటు బయటకు వెళ్లే ఎగ్జిట్ మార్గాన్ని మరింత విస్తరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మార్పులతో అన్ని రకాల పూజలు, అర్చనల్లో పాల్గొనే భక్తులు లక్ష్మీ గణపతి ఆలయం నుంచి నేరుగా పూజా వేదికలకు చేరుకునే అవకాశం కలుగుతుందని వివరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, స్థానాచార్యులు శివప్రసాద్ శర్మతో పాటు ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కంపాక్టర్ బిన్లను క్రమం తప్పకుండా పరిశుభ్రపరచండి

**విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఏ. రవీంద్రరావు**



**విజయవాడ,జూలై, 30,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఏ. రవీంద్రరావు గురువారం ఉదయం తన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కృష్ణలంక, రాణి గారి తోట ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని కంపాక్టర్ బిన్లను క్రమం తప్పకుండా పరిశుభ్రపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిన్లలో నిల్వ ఉన్న చెత్తను సకాలంలో తరలించడంతో పాటు, బిన్ల లోపల, బయట పూర్తిగా శుభ్రం చేసి దుర్వాసన, ఈగలు, దోమలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కంపాక్టర్ బిన్ల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త ఎక్కడా పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. నగర పరిశుభ్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా పారిశుద్ధ్య సిబ్బంది, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం రాణిగారితోటలోని అన్న క్యాంటీన్ను ఇంచార్జ్ కమిషనర్ ఏ. రవీంద్రరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్యాంటీన్లో ఆహార తయారీ, నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వంటగది నిర్వహణ, భోజనం వడ్డించే విధానాన్ని పరిశీలించి లబ్ధిదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా అన్ని వేళలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతి పేరుతో సీఆర్డీఏ ప్రాంతాన్ని విస్మరించొద్దు



▶▶ విజయవాడ, గుంటూరు

**అభివృద్ధికి 50 శాతం నిధులు కేటాయించాలి: సీపీఎం**

విజయవాడ, సెంట్రల్ జూలై 30 (మనం న్యూస్): అమరావతి రాజధాని అభివృద్ధి పేరుతో విజయవాడ, గుంటూరు, సీఆర్డీఏ పరిధిలోని మిగిలిన ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం తగదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబురావు అన్నారు. అమరావతితో పాటు విజయవాడ, గుంటూరు, క్యాపిటల్ రీజియన్లోని అన్ని ప్రాంతాలు సమాంతరంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని సీపీఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు డి. కాశీనాథ్తో కలిసి ఆయన మాట్లాడారు .ముఖ్యమంత్రి అమరావతితో పాటు విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కూడా రాజధానిలో భాగంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించడం స్వాగతించదగ్గ విషయమేనని, అయితే ఆ మాటలకు అనుగుణంగా ప్రభుత్వ చర్యలు కనిపించడం లేదని విమర్శించారు. 2014లో ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లోని 56 మండలాలు, 1,100కు పైగా గ్రామాలు, 10 పట్టణాలు, రెండు మున్సిపల్ కార్పొరేషన్లతో కూడిన 8,600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని క్యాపిటల్ రీజియన్గా ప్రకటించినప్పటికీ, గత పదేళ్లలో ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు. 2015లో మాస్టర్ ప్లాన్లు రూపొందించినా అమలు మాత్రం ముందుకు సాగలేదని పేర్కొన్నారు.రాజధాని నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం, విజయవాడ, గుంటూరు, సీఆర్డీఏ పరిధిలోని ఇతర ప్రాంతాల అభివృద్ధికి ఎంత నిధులు కేటాయిస్తుందో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కనీసం మొత్తం నిధుల్లో 50 శాతం ఈ ప్రాంతాల అభివృద్ధికి కేటాయించాలని కోరారు. పాలకుల నిర్లక్ష్యంతో విజయవాడ, గుంటూరు నగరాలు పాత నగరాలుగా మారుతున్నాయని, మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, విద్య, వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణం వంటి రంగాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఎం నగర కార్యదర్శులు బోయి సత్యబాబు, బి. రమణరావు, పి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

▶▶ గద్దె రామమోహన్

విజయవాడ, తూర్పు జూలై 30 (మనం న్యూస్): ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని, మిగిలిన హామీలను కూడా తప్పకుండా నెరవేరుస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. నియోజకవర్గంలోని 3వ డివిజన్ కొరిస్సినగర్ ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో గురువారం నిర్వహించిన 'డోర్-టు-డోర్' తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి వద్ద నిమిషాల పాటు కేటాయించి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే ఐదు పథకాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. ఆడబిడ్డలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం అందించే పథకాన్ని అవసరమైన నిధులు సమీకరించిన వెంటనే ప్రారంభిస్తామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా కోట్లాది మంది లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.గత ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అవసరమైన నిధులు సమీకరించుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె రమేష్, తాడి బాబూరావు, యలమంచిలి పండు, దయాల శేషి గాంధీ, గుళ్లపల్లి నారాయణరావు, వి. కృష్ణప్రసాద్, గుత్తికొండ కృష్ణమోహన్, బండి సాయి కోమలి, గల్లా రవి, రవి శివలక్ష్మి, రాగాని సాయి, గుంజా ఏసు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు మెరుగైన వైద్యం.. ఎల్ఓసీ పత్రాలు అందజేత

విజయవాడ, పశ్చిమ జూలై 30 (మనం న్యూస్): నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పేదలకు ప్రభుత్వం ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) పత్రాలను అందిస్తున్నట్లు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు భవానీపురంలోని ఎన్డీయే కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్కుమార్, కూటమి నాయకులతో కలిసి గురువారం బాధితులకు ఎల్ఓసీ పత్రాలను అందజేశారు.48వ డివిజన్ చిట్టినగర్కు చెందిన అక్కిశెట్టి మురళి (63) గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యసాయం కోసం దరఖాస్తు చేసుకోగా, రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీని అందజేశారు. అలాగే 35వ డివిజన్ డేవిడ్ స్ట్రీట్కు చెందిన జూపూడి జ్యోతి (44) అడెనోమయోసిస్తో పాటు గర్భాశయ సంబంధిత సమస్యల చికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా, రూ.1.84 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది.త్వరితగతిన స్పందించి వైద్యసాయం అందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతిన భేషు కంటేశ్వరుడు, దేవిన హరిప్రసాద్, చొక్కర పాపారావు, ప్రముఖ న్యాయవాది చాట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: బుల్లా విజయ్కుమార్

▶▶ పింఛన్లు, ఇళ్ల స్థలాలు, వైద్యసాయంపై వినతుల స్వీకరణ



విజయవాడ, జూలై 30 (మనం న్యూస్): ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మాజీ బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్కుమార్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు భవానీపురంలోని ఎన్డీయే కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్లో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్కుమార్, కూటమి నాయకులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.పింఛన్లు, ఇళ్ల స్థలాలు, వైద్యసాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలకు సంబంధించిన పలు వినతులను ప్రజలు సమర్పించారు. ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా ఎమ్మెల్యే కార్యాలయం చర్యలు తీసుకుంటుందని బుల్లా విజయ్కుమార్ తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.సోమవారం నుంచి శుక్రవారం వరకు ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ను పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పఠాన్ షమీలా ఖాతూర్, బీజేపీ నాయకులు పగిడిపల్లి రాజేశ్వరి, పోతిన భేషు కంటేశ్వరుడు, యర్రంశెట్టి విశ్వేశ్వరరావు, దేవిన హరిప్రసాద్, చొక్కర పాపారావు, ప్రముఖ న్యాయవాది చాట్ల రాజశేఖర్, ప్రసాద్ కొక్కిలిగడ్డ, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మోసపు వలలో చిక్కుకోకండి..అప్రమత్తతే రక్షణ




▶▶ ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన

విజయవాడ సెంట్రల్, జూలై 30 (మనం న్యూస్): మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని, అప్రమత్తతతోనే ఈ నేరాలను అరికట్టవచ్చని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డీసీపీ కె.జి.వి. సరిత అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు సూచనల మేరకు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్, మహిళా అభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని నిర్మల హైస్కూల్లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ సరిత మాట్లాడుతూ.. 2026 సంవత్సరానికి ప్రకటించిన 'ట్రాప్డ్ బిహైండ్ ద స్కాం'' అనే అంశానికి అనుగుణంగా మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మానవ అక్రమ రవాణాకు గురైన వారిని వెట్టిచాకిరీ, బలవంతపు శ్రమ, అవయవాల అక్రమ రవాణా, వ్యభిచారం వంటి అక్రమ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఈ నేరాలు సైబర్ మోసాల రూపంలో కూడా విస్తరిస్తున్నాయని, సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం వెల్లడించవద్దని హెచ్చరించారు.పిల్లలను అపరిచితుల వెంట పంపవద్దని, బాలల అక్రమ రవాణా, బాల కార్మికులు లేదా అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్లైన్-1098, పోలీస్ అత్యవసర సేవ-112, మహిళా హెల్ప్లైన్-181, డ్రగ్స్ సమాచారానికి ఈగల్-1972, సైబర్ నేరాల కోసం 1930కు సమాచారం అందించాలని సూచించారు.ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ డైరెక్టర్ బి.ఎస్. కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నిర్మల హైస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ రోబుల్ మాధ్యూ మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక అవగాహన పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా నిరోధక పోస్టర్లను ఆవిష్కరించి, బాలల భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రదేశాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

# మోసపు వలలో చిక్కుకోకండి..అప్రమత్తతే రక్షణ

**▸▸ ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన**



**విజయవాడ సెంట్రల్, జూలై 30 (మనం న్యూస్):** మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని, అప్రమత్తతతోనే ఈ నేరాలను అరికట్టవచ్చని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డీసీపీ కె.జి.వి. సరిత అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు సూచనల మేరకు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్, మహిళా అభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ, ఫోరం ఫర్ చైల్ రైట్స్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని నిర్మల హైస్కూల్లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ సరిత మాట్లాడుతూ.. 2026 సంవత్సరానికి ప్రకటించిన ట్రాపీడు బిహైండ్ ద స్కాం '' అనే అంశానికి అనుగుణంగా మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మానవ అక్రమ రవాణాకు గురైన వారిని వెట్టిచాకిరీ, బలవంతపు శ్రమ, అవయవాల అక్రమ రవాణా, వ్యభిచారం వంటి అక్రమ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఈ నేరాలు సైబర్ మోసాల రూపంలో కూడా విస్తరిస్తున్నాయని, సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం వెల్లడించవద్దని హెచ్చరించారు .పిల్లలను అపరిచితుల వెంట పంపవద్దని, బాలల అక్రమ రవాణా, బాల కార్మికులు లేదా అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే చైల్ హెల్ప్లైన్-1098, పోలీస్ అత్యవసర సేవ-112, మహిళా హెల్ప్లైన్-181, డ్రగ్స్ సమాచారానికి ఈగల్-1972, సైబర్ నేరాల కోసం 1930కు సమాచారం అందించాలని సూచించారు. ఫోరం ఫర్ చైల్ రైట్స్ డైరెక్టర్ బి.ఎస్. కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నిర్మల హైస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ రోబుల్ మాథ్యూ మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక అవగాహన పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా నిరోధక పోస్టర్లను ఆవిష్కరించి, బాలల భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రదేశాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఓటరు జాబితాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి




**▸▸ పశ్చిమలో బీజేపీ సంస్థాగత సమావేశం**

**▸▸ బీఎల్ఏలకు దిశానిర్దేశం**

**విజయవాడ, పశ్చిమ జూలై 30 (మనం న్యూస్):** అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్ఏలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏపీ బీజేపీ హెడ్క్వార్టర్స్ ఇన్చార్జి ఉప్పలపాటి శ్రీనివాసరాజు సూచించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవానిపురం ఆర్టీసీ వర్క్షాప్ రోడ్డులో ఉన్న ఎస్ కన్వెన్షన్ సెంటర్లో గురువారం నిర్వహించిన బీజేపీ సంస్థాగత సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, గ్రామీణ, పట్టణ స్థాయిల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు బీఎల్ఏలు సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సరిదిద్దడంతో పాటు అర్హులైన వారందరి పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు .బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమై న ఆయుధమని పేర్కొన్నారు. త్వరలో ప్రచురితమయ్యే ముసాయిదా ఓటరు జాబితాను ప్రతి బీఎల్ఏ క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఇన్చార్జి నార్ని తాతాజీ, పశ్చిమ నియోజకవర్గ ఎస్ఐఆర్ కార్యక్రమ కన్వీనర్ పచ్చిపులుసు వెంకట శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్బోర్డు సభ్యుడు అవ్వారు బుల్లబ్బాయి, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు దుర్భేసుల మీరావలి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, బీజేపీ సీనియర్ నాయకులు పోతిన భేషు కంటేశ్వరుడు, పైలా సురేష్, బెన్నా భక్తుల సోమేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణతో 'ఇంటింటికీ తెలుగుదేశం' విజయవంతం



**విజయవాడ, పశ్చిమ జూలై 30 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమానికి ప్రతి ప్రాంతంలో ప్రజలు స్వచ్ఛందంగా స్వాగతం పలుకుతున్నా రని పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్దా వెంకన్న అన్నారు. విజయవాడ వన్టౌన్ చిట్టినగర్ 46వ డివిజన్లోని కలర్ హాస్పిటల్ సమీపంలో గురువారం డివిజన్ అధ్యక్షుడు పోతినేడి లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ముఖ్యంగా పెన్షన్ పెంపు వంటి నిర్ణయాలతో లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు .ప్రజల స్పందన చూస్తుంటే కూటమి ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగిందని, ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా ఆహ్వానిస్తూ తమ సమస్యలను వివరించి ప్రభుత్వ కార్యక్రమాలను అభినందిస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ బలానికి కార్యకర్తలే వెన్నెముక అని, నాయకులందరూ కార్యకర్తల్లా పనిచేస్తుండ టమే పార్టీ విజయానికి కారణమని పేర్కొన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంద ని, ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం మరింత బలంగా ముందుకు సాగుతుందని బుద్దా వెంకన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ అబ్జర్వర్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్, విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, మాజీ సగర కార్పొరేషన్ చైర్మన్ ఎస్. ఏడుకొండలు, పార్టీ నాయకులు గుర్రంకొండ, నాగోటి రామారావు, ధనాల శీను, పీతల హరి, శీను నాయక్, నంద కుమారి, దనేకుల సుబ్బారావు, కామా దేవరాజ్, నమ్మి భాను, బెవర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్లోనే ప్రమాద బాధితులకు చికిత్స అందించాలి

**▸▸ అంబులెన్స్ సిబ్బందికి ట్రాఫిక్ డీసీపీ షిరిన్ బేగం సూచనలు**

**విజయవాడ, సెంట్రల్ జూలై 30 (మనం న్యూస్):** రోడ్డు ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్లోనే గుర్తింపు పొందిన సమీప ఆసుపత్రికి తరలించి నగదు రహిత వైద్య సేవలు అందేలా అంబులెన్స్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ డీసీపీ షిరిన్ బేగం సూచించారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఆదేశాల మేరకు గురువారం విజయవాడలోని వ్యాస్ కాంప్లెక్స్ కాన్ఫరెన్స్ హాల్లో 108 సిబ్బంది, ప్రైవేట్ అంబులెన్స్ సూపర్వైజర్లు, డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రధానమంత్రి రాహత్ పథకం అమలులో భాగంగా ప్రమాద సమాచారం అందిన వెంటనే స్పందించి బాధితులను గుర్తింపు పొందిన (ఎంపానెల్డ్) సమీప ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. సకాలంలో వైద్యం అందితే ప్రాణాలు కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు.రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రోత్సాహక పథకం కింద జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ.25 వేల నగదు బహుమతి అందజేస్తున్నట్లు వివరించారు.పీఎం రాహత్ పథకం అస్త్రం సిటిజన్ యాప్ ద్వారా అమలవుతోందని పేర్కొంటూ, ప్రమాద బాధితులను తరలించే సమయంలో యాప్లో సూచించిన ప్రామాణిక కార్యాచరణ విధానాలు (ఎస్ఓపీ)ను ప్రతి అంబులెన్స్ సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.అత్యవసర సేవల సమయంలో 108, ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు అంబులెన్స్ సైరన్లను మాత్రమే వినియోగించాలని, ఇతర హారన్లను ఉపయోగించరాదని సూచించారు. అంబులెన్స్ సైరన్ వినిపించిన వెంటనే వాహనదారులు దారి ఇవ్వడం ద్వారా ప్రమాద బాధితులను వేగంగా ఆసుపత్రికి తరలించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ సుమన్, ఏసీపీ-1 పి. రామచంద్రరావు, ఏసీపీ-4 డి. పవన్కుమార్తో పాటు 108 సిబ్బంది, ప్రైవేట్ అంబులెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎల్నినో ప్రభావంపై ప్రభుత్వానికి కిసాన్ కాంగ్రెస్ హెచ్చరిక



**విజయవాడ, సెంట్రల్ జూలై 30 (మనం న్యూస్):** రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్లో గురువారం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు.రాష్ట్రంలో వర్షపాతం లోటు కారణంగా వరి, పత్తి వంటి ప్రధాన పంటలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని కామన ప్రభాకరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకపోతే పలు ప్రాంతాల్లో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితులు తలెత్తవచ్చన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాలు, ఇన్పుట్ సబ్సిడీలు అందించాలని కోరారు. రాష్ట్రంలోని రైతులందరికీ ఉచిత పంటల బీమా అమలు చేసి ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు.రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో పశుగ్రాసాన్ని ఉచితంగా అందించడంతో పాటు యూరియా, డీఏపీ ఎరువులను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొరత లేకుండా సరఫరా చేయాలని తీర్మానించారు. పొగాకు రైతులకు కిలోకు రూ.300 మద్దతు ధర కల్పించాలని, ధరల స్థిరీకరణ నిధికి రూ.1,000 కోట్లు కేటాయించాలని కోరారు.టమాటా రైతుల కోసం కోల్ స్టోరేజీలు, విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి కిలోకు రూ.30 చొప్పున కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ధర రూ.1.50గా నిర్ణయించాలని, 100 కౌంట్ రొయ్యలకు కిలోకు రూ.300 కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షుడు కొలనుకొండ శివాజీ మాట్లాడుతూ రైతుల సమస్యలపై కిసాన్ కాంగ్రెస్ మరింతగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పచ్చని వరి నాట్లతో పసిడి పండాలి





- పొలం బాట పట్టి అన్నదాతలతో మాట కలిపిన కలెక్టర్ లక్ష్మీశ

**(విజయవాడ,మనం బ్యూరో)**: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం తిరువూరు మండలంలో పర్యటించారు. ఎరువులు, పురుగుమందుల దుకాణంతో పాటు బోర్డర్ చెక్ పోస్టును తనిఖీ చేసిన అనంతరం పంట పొలాల బాటపట్టారు. వావుకుంట్ల గ్రామంలోని వరి నాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో ఆత్మీయంగా మాట్లాడారు. రైతుల నుంచి సాగు పరిస్థితులు, ప్రభుత్వ సేవలపై అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు విధానాలను పాటిస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు తమ సాగు అనుభవాలను కలెక్టర్తో పంచుకోగా, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సమతుల్య పోషక యాజమాన్యం, నీటి పొదుపు పద్ధతులు పాటించడం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారుల సలహాల మేరకు ముందుకు సాగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## 2026 ఖరీఫ్కి ఆంధ్రప్రదేశ్లోని తొమ్మిది జిల్లాల్లో పీఎంఎఫ్బీవైని అమలు చేసే బీమా భాగస్వామిగా ఎంపికైన టాటా ఏఐజీ

**రాజమహేంద్రవరం,జులై,30,(మనం న్యూస్)**: 2026 ఖరీఫ్ సీజన్కి సంబంధించి ఆంధ్రప్రదేశ్లోని తొమ్మిది జిల్లాల్లో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను (పీఎంఎఫ్బీవై) బీమా భాగస్వామిగా టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ అమలు చేయనుంది. అనకాపల్లి, బాపట్ల, చిత్తూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కృష్ణ, కర్నూలు, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలు వీటిలో ఉన్నాయి. స్కీము కింద నోటిఫై చేసిన పంటలను సాగు చేస్తున్న రైతులను పథకంలో ఎన్రోల్ చేసేందుకు టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తోడ్పాటు అందిస్తుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పంట సంబంధ రిస్కుల నుంచి ఎదురయ్యే ఆర్థిక ప్రభావాలను అధిగమించేందుకు, జీవనోపాధిని సంరక్షించుకునేందుకు పీఎంఎఫ్బీవైలో చేరడం వల్ల రైతులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుంది. బ్యాంకులు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీ) లేదా నేరుగా అధికారిక పీఎంఎఫ్బీవై వెబ్సైట్ ద్వారా రైతులు ఎన్రోల్ చేసుకోవచ్చు. అలాగే కటాఫ్ తేదీలోగా తమకు వర్తించే ప్రీమియంను చెక్ చేసుకుని, ఎన్రోల్మెంట్ ప్రక్రియను పూర్తి చేయొచ్చు. ప్రకృతి వైపరీత్యాలు, కీటకాలు, వ్యాధుల వల్ల తలెత్తే పంట నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా పీఎంఎఫ్బీవై పంట బీమా పథకాన్ని అందిస్తున్నాయి.

### మహిళల, పిల్లల అక్రమ రవాణా, వెట్టిచాకిరి

# నిర్మూలనకు సమష్టి కృషి అవసరం



- మహిళల, పిల్లల అక్రమ రవాణా నిరోధానికి ప్రతి ఒక్కరిలో అవగాహన, అప్రమత్తత పెరగాలి
- ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపు

**విజయవాడ: జూలై 30,(మనం న్యూస్)**: మహిళలు, చిన్నారుల అక్రమ రవాణాను సమూలంగా అరికట్టాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరిలో అవగాహన, అప్రమత్తత పెరగడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విజయవాడ కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ 'మానవ అక్రమ రవాణా నిరోధక గోడపత్రిక'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం నిర్వహణ వెనుక ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. మహిళలు, పిల్లల అక్రమ రవాణాపై సమాజంలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందితే వారు తమ కుటుంబ సభ్యులతో పాటు సమాజాన్ని కూడా రక్షించగలరని కలెక్టర్ పేర్కొన్నారు. యువతలో బాధ్యతా యుతమైన ఆలోచన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ తదితర సామాజిక మాధ్యమాలను ఉపయోగించి యువతను మోసగించే ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, విద్య, మంచి అవకాశాల పేరుతో మోసగాళ్లు వల వేస్తున్నందున యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, వెట్టిచాకిరి, బాలల అక్రమ రవాణా, బలవంతపు భిక్షాటన, బలవంతపు వివాహాలు, అవయవాల అక్రమ విక్రయాలు వంటి దారుణాలు ఇప్పటికీ కొనసాగుతుండటం ఆందోళనకరమని కలెక్టర్ పేర్కొన్నారు. వీటిపై సమాజమంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన లోపం కారణంగానే మహిళలు, చిన్నారులు మోసపోతున్నారని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేయడం, సామాజిక మాధ్యమాల ద్వారా మోసాలకు పాల్పడడం వంటి ఘటనల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిన్నారులు, మహిళలు, అనాథలు, చదువు మధ్యలో మానేసిన పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారు మానవ అక్రమ రవాణాకు ఎక్కువగా బలవుతున్నారని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ నేరాలను అరికట్టవచ్చని చెప్పారు. సందేహాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మానవ అక్రమ రవాణా, బాలల రక్షణ, లైంగిక నేరాల నియంత్రణకు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంతో పాటు ఇతర చట్టాల్లో కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చిన్నారులకు సంబంధించిన అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే 1098 చైల్ హెల్ప్లైన్కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గుంటుపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో వెట్టిచాకిరి నిర్మూలన కోసం నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరమని, నేరగాళ్లు ముందుగా వ్యక్తుల నమ్మకాన్ని సంపాదించి అనంతరం మోసాలకు పాల్పడతారని పేర్కొన్నారు. చదువు లేదా ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే యువత అపరిచితులను సులభంగా నమ్మరాదని సూచించారు. కొంతమందిని వ్యభిచార గృహాలకు విక్రయించడం, బంధువులే మోసపూరితంగా అక్రమ రవాణాకు పాల్పడటం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ధనలక్ష్మి తెలిపారు. అప్రమత్తతే ప్రధాన రక్షణ అని పేర్కొంటూ మహిళలు 'శక్తి' వంటి భద్రతా యాప్లను వినియోగించుకోవాలని సూచించారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన 22 మంది బాధితులకు ప్రాథమిక పునరావాస నిధుల కింద ఒక్కొక్కరికి రూ.30,000 చొప్పున మొత్తం రూ.6,60,000ను వారి ఖాతాలలో జమ చేసేందుకు జిల్లా కలెక్టర్ నిధులను విడుదల చేశారు. ఈ బాధితులు 2025 మే 7న నున్న ప్రాంతంలోని ఒక ఇటుక బట్టీ వద్ద వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన ఒడిశా రాష్ట్రానికి చెందిన కార్మికులు. బాధితులు సాధారణ జీవనంలో స్థిరపడేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ తిరుపతిరావు, ఎన్జీవో ప్రతినిధి రామకృష్ణ, సోషల్ వర్కర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి అవస్థలు

**తమకు ప్రతిరోజూ తాగునీరు సక్రమంగా సరఫరా చేయడం లేదని కాలనీ వాసులు ఆవేదన..**

**పామర్రు , జూలై 30(మనం న్యూస్ )**గడిచిన 5 రోజుల నుంచి తమకు తాగునీరు సక్రమంగా సరఫరా చేయడం లేదని పామర్రు కోతి బొమ్మ డొంక కాలనీ లో ప్రజలు ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు . పంచాయతీ కుళాయిల ముందు గురు వా రం ఖాళీ పంపులు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్థానిక నీటి సరఫరా ఉండేటప్పుడు బాగానే నీరు వచ్చేదని, తర్వాత వేరేగా ప్రత్యేక మోటారు లక్షల్లాది రూపాయలతో ఏర్పాటు చేసినప్పటికీ తరచూ సాంకేతిక ఇబ్బందులతో తాగునీరు సరఫరా కావటం లేదని వాపోయారు. కనీసం ఐదు రోజుల నుంచి రక్షిత నీరు సరఫరా అందకపోవడంపై స్థానిక పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. కనీసం గతంలో మాది రి గా ఇబ్బందులు ఎదురైనప్పుడు వాటర్ ట్యాంకర్ నుంచి నీరు ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారి పాలన లో కొన సాగుతున్న అధికారులు తక్షణమే పర్యవేక్షించి గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ ద్వారా కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరుతున్నారు. సమస్యను పదేపదే ఉత్పన్నం కాకుండా తక్షణమే మతధికారులు చర్యలు తీసుకోవాలని ఆ కాలనీకి చెందిన ప్రముఖ వాస్తు సిద్ధాంతి రామబ్రహ్మం చార్యులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ విషయం పై ఆర్డబ్ల్యూఎస్ జేఈ చిమట హేమ స్రవంతిగారికి వివరణ కోరగా.. వెంటనే పంచాయతీ ఈవోతో మాట్లాడి, అవసరం మేరకు వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, సిబ్బంది కచ్చితంగా పనిచేసేలా చూస్తామన్నారు. పంచాయతీ ఈవోను వివరణ కొరగా ఆ ప్రాంతానికి సంబంధించిన బోరు మరమ్మతులకు గురైందని తక్షణమే మరమ్మత్తులు చేయించి కాలనీవాసులు అందిస్తామన్నారు. అప్పటివరకు పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని కాలనీలోని ప్రతి బజారుకు అందే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.




# ఆదర్శ గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- పీఎంఏజీవై కింద మంజూరైన నిధులను సత్వరమే వినియోగించి పనులు పూర్తి చేయాలి
- ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఆదేశాలు

**విజయవాడ: జూలై 30,(మనం ప్రతినిధి):** ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన (కఅఫ్గ) పథకం కింద ఎంపికైన ఆదర్శ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.విజయవాడ కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన పీఎంఏజీవై పథకం సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధే ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న కేంద్ర ప్రాయోజిత పథకమైన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన ద్వారా షెడ్యూల్ కులాల జనాభా అధికంగా ఉన్న గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 100 శాతం గ్రాంట్లు అందజేస్తుందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులు, సామాజిక-ఆర్థిక అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, డిజిటలైజేషన్, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి పది కీలక రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేపట్టడమే పథకం ఉద్దేశ్యమని వివరించారు. జిల్లాలోని 16 మండలాల్లో 2018-19 నుండి 2025-26 మధ్య (2021-22 మినహా) ఐదు దఫాలుగా మొత్తం 84 గ్రామాలను ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 2018-19 నుండి 2020-21 వరకు ఫేజ్-1లో ఎంపికైన 33 గ్రామాల అభివృద్ధి కోసం రూ.6,05,63,908 మంజూరు కాగా, ఇప్పటివరకు రూ.1,43,62,549 వ్యయం చేసినట్లు తెలిపారు. ఇంకా రూ.4,62,01,359 నిధులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 2022 నుండి 2025-26 వరకు ఎంపికైన 51 గ్రామాలకు సంబంధించి మొత్తం 359 అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రతి ఆదర్శ గ్రామానికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.1,020 లక్షల నిధులు అవసరమవుతాయని తెలిపారు. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖకు రూ.1,340.45 లక్షలు, గ్రామీణ నీటి సరఫరా శాఖకు రూ.270.05 లక్షల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. నిధులను సకాలంలో వినియోగించి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదర్శ గ్రామాల్లో సోలార్ లైట్ల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఎస్సీ వర్గాల నివాస ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, అంతర్గత రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్య మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి నిజమైన ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, సాంఘిక సంక్షేమం తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రాధాన్యత క్రమంలో నిధులను వినియోగించి అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాభివృద్ధి ప్రణాళిక ప్రకారం పనుల అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆర్.సి. ఆనంద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.శ్రావణ బాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారి, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కార్మికులను రెగ్యులర్ చేయకపోతే మరో పోరాటం చేస్తాం

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ .వి.నాగేశ్వరరావు



(విజయవాడ, జులై, 30,మనం న్యూస్):రాష్ట్రంలోని కనీస వేతన జీఓలు వర్తించే 55 లక్షల మంది కార్మికులకు కనీసవేతనం రూ.26వేలు నిర్ణయించాలని, రాష్ట్రంలోని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులందరికీ మినిమం టైమ్ స్కేల్ అమలు చేసి పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో మరో పోరాటానికి సన్నద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి.నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం విజయవాడలోని ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కనీసవేతనాలు సవరించి అమలు చేస్తున్నాయని కానీ మన రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్లకు, యజమానులకు రాయితీలిస్తూ కార్మికులకు గత 15 సంవత్సరాలుగా కనీసవేతనాలు సవరించడంలేదన్నారు. దేశంలో అతి తక్కువ కనీసవేతనం ఇస్తున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు,ఎంప్లాయిస్ వైద్య ఖర్చులు, ఇంటి అద్దెలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. సంపద సృష్టించే కార్మికులకు వేతనాలు పెంచడానికి రాష్ట్రంలోని ప్రభుత్వానికి చేతులు రావడంలేదన్నారు. ఇప్పటికైనా వెంటనే కనీసవేతనాల జీఓలను సవరించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తున్నారని, కానీ ఆంధ్రప్రదేశ్లో రెగ్యులర్ చేయడంలేదన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ఈలోగా మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో, కార్పొరేషన్స్లో, గురుకుల పాఠశాలల్లో పెండింగ్ వేతనాలను చెల్లించాలని అన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఒకే రకమైన పని చేస్తున్నప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేని పక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.సిఐటియు ఎన్టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గత నెల రోజులుగా కార్మికుల పని పరిస్థితులు, జీవన స్థితిగతుల మీద సర్వే చేసామని, కనీస వేతనాలు సక్రమంగా అమలు కావడంలేదని, 12 గంటలు పైగా పనిచేయిస్తున్నారని, కార్మికులకు చట్ట పరమైన పిఎఫ్, ఇఎసఐ, బోనస్, గ్రాట్యూటీ వంటివి అత్యధిక సంస్థలు, ఫ్యాక్టరీల్లో అమలు చేయడంలేదన్నారు. పారిశ్రామిక కార్మికులు పనిభారంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరిశ్రమల్లో 75% స్థానికులకే పని కల్పించాలని చట్టం ఉన్నా అమలుకావడంలేదు. కొన్ని పరిశ్రమల్లో మహిళలతో24 గంటలు డ్యూటీలు చేయిస్తున్నారని, ఎటువంటి రక్షణ లేదని ఫలితంగా మహిళా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. షాపులు, సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు 12 నుండి 14 గంటల వరకు పనిచేయిస్తున్నారని తద్వారా అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, ఓటి కూడా అమలు చేయడంలేదన్నారు. గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతన బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించడం లేదనిఅన్నారు. డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ గారు పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా ఉండి పంచాయితీ కార్మికుల జీతభత్యాల గురించి పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులు 2025 జూలై చేసిన సమ్మె సందర్భంగా 28 రోజుల వేతనాలు చెల్లించాలని మున్సిపల్ శాఖ జీఓ ఇచ్చినా జిల్లాలోని మున్సిపాల్టీల్లో చెల్లించలేదన్నారు. మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ నుండి పాత కాంట్రాక్టు వ్యవస్థలోకి మార్చేందుకు జీఓ నెం.975 ఇచ్చారని దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. జిల్లాలోని వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశా మరియు డి.ఆర్.ఓ యం.లక్ష్మీ నరసింహం కు వినతిపత్రాలు అందచేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.వి.కృష్ణ, డి.కాశీనాథ్లు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడిన చోటే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.సిహెచ్.సుప్రజ, పిల్లినరసింహారావు, యం.సీతారాములు, సిహెచ్.సుధాకర్, కె.గోపాల్, కె.దుర్గారావు, కార్యదర్శులు ఎ.కమల, యం.మహేష్, బి.వెంకటేశ్వరరావు, ఇ.వి.నారాయణ, ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి యం.శ్రీనివాస్, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.ప్రవీణ్, ఎస్.జ్యోతిబసు, 2వ ఎఎన్యంల యూనియన్ నాయకురాలు ఝాన్సీ, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ యషనియన్ నాయకులు రత్నరాజు, గురుకుల పాఠశాలల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యషనియన్ నాయకులు సత్యనారాయణ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యషనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అనిల్, షాప్ ఎంప్లా యూనియన్ నగర కార్యదర్శి వై.సుబ్బారావు, హోటల్ వర్కర్స్ యషనియన్ కార్యదర్శి ఎం.వి.రమణ, పెట్రోల్బంక్స్ వర్కర్స్ యషనియన్ నాయకులు శ్రీనివాస్, 102 యూనియన్ నాయకులు సాయికుమార్, 1962 నాయకులు నాని, 108 జిల్లా అధ్యక్షులు రాఘవ, హెచఐఎల్ ఇండస్ట్రీస్ నాయకులు కె.మోహన్దాస్, గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు యర్రంశెట్టి వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

